

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 26, నవంబర్ 2025 | 16 పేజీలు



# మోగిన ఎన్నికల నగారా




మూడు విడతల్లో ఎన్నికల నిర్వహణ

ఈనెల 27న మొదటి విడత నామినేషన్ల స్వీకరణ

డిసెంబర్ 11న మొదటి విడత పోలింగ్

ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్

## గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

## అమల్లోకి ఎన్నికల కోడ్

2 లో..

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : ఎప్పుడా అని ఎదురుచూస్తున్న గ్రామపంచాయతీ ఎన్నికల అన్ నిర్వహణకు ముహూర్తం ఖరారైంది. మంగళవారం ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ రాష్ట్ర ఎన్నికల అధికారులు ప్రకటించారు. గత రెండు మూడు రోజులుగా సర్పంచులు, వార్డు సభ్యుల రిజర్వేషన్లు అధికారులు ఖరారు చేసిన సంగతి తెలిసిందే. రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఎన్నికల షెడ్యూల్ ప్రకటన ఖాయమని పోటీకి సిద్ధం కావాలని వివిధ రాజకీయ పార్టీల శ్రేణులు నిర్ణయించుకున్నారు. అభ్యర్థుల ఎంపికలో కూడా తలమునకులయ్యారు. ఈ క్రమంలో ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో మరోసారి గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల హడావుడి ఆరంభమైంది.

మొదటి విడత నామినేషన్లను ఈనెల 27 నుంచి స్వీకరిస్తారు. మొదటి విడత పోలింగ్ డిసెంబర్ 11న జరుగుతుంది. రెండవ విడత నామినేషన్ల స్వీకరణ డిసెంబర్ 3న ప్రారంభమవుతుంది. డిసెంబర్ 14న రెండో విడత పోలింగ్ జరుగుతుంది. మూడో విడత నామినేషన్ల స్వీకరణ డిసెంబర్ 6న ప్రారంభమవుతుంది. డిసెంబర్ 17న మూడో విడత పోలింగ్ జరుగుతుంది. ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుంది. మధ్యాహ్నం రెండు గంటలకు కౌంటింగ్ ప్రారంభించి



2 లో..

# ముదిమిలో.. ఊతం..!

వృద్ధులకు బాసటగా సంక్షేమ చట్టం

పిల్లల నిరాదరణకు గురైన తల్లిదండ్రుల పాలిట అస్త్రం

అన్నం పెట్టని కొడుకులకు ఆస్తి కట్

తల్లిదండ్రులకు కలెక్టర్ రిటర్న్ గిఫ్ట్

యాదాద్రి భువనగిరి, బ్యూరో (ప్రభాతవార్త)

కన్నబిడ్డలు కర్కశంగా ఉంటే... జన్మనిచ్చినవారిని వదిలించుకోవాలని చూస్తే... కనీస అవసరాలు కూడా తీర్చకుండా నిరాదరణకుగురిచేస్తే... బాగోగులు చూస్తామని చెప్పి మోసం చేస్తే ఆ సమయంలో పెద్దలకు అండగా ఉంటుంది. అదేతల్లిదండ్రులు, వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం.. (ఎండబ్ల్యూపీఎస్సీ యాక్ట్.). ఇంతటి కీలకమైన చట్టాన్ని 2007లో కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. అమ్మ, నాన్నల ఆత్మాభిమానానికి, ఆర్థిక పరిస్థితులకు అండగా నిలిచే తిరుగులేని అస్త్రం ఇది. తల్లిదండ్రులకు కూడు పెట్టని కొడుకులకు కేంద్రం తెచ్చిన సంక్షేమ చట్టం వృద్ధులకు అస్త్రం లా మారింది. ముదిమి వయసులో వారికి ఊతం లా నిలిచింది.



2వ పేజీలో..

# ఎన్నికల విధులను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త నవంబర్ 25

ఎన్నికల విధులను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం ఆమె కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికారులు ఎన్నికల నియమాలను తు.చ తప్పకుండా పాటించచాలన్నారు. ఎంపీడిఓలు, ఎంపిఓలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించి మరోసారి అవసరమైన మౌలిక సదుపాయాలు పరిశీలించాలని

## డాక్టర్లు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదగిరిగుట్ట, నవంబర్ 25, ప్రభాతవార్త: డాక్టర్లు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో



2వ పేజీలో..

## మోగిన ఎన్నికల నగారా

**(మొదటి పేజీ తరువాయి..)**

ఫలితాలను ప్రకటిస్తారు. అదే రోజు ఉప సర్పంచ్ ఎన్నిక కూడా జరుగుతుంది. షెడ్యూల్ ప్రకటనతో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని ఎన్నికల సంఘం పేర్కొంది. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు 4338 వార్డులు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 868 గ్రామపంచాయతీలు ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామపంచాయతీలు ఉన్నాయి. రిజర్వేషన్లు కూడా ఖరారు చేసిన సంగతి తెలిసిందే. ఇక గ్రామాల్లో ఎన్నికల వాతావరణం వేడెక్కుతుంది. మొదటి విడత ఎన్నికలకు నామినేషన్లను ఈనెల 27 నుంచి ప్రారంభం కానున్న కేవలం రెండు రోజుల సమయం మాత్రమే ఉండడంతో పోటీ చేసే రాజకీయ పార్టీల శ్రేణుల్లో ఆతురత ప్రారంభ మైంది. ముందుగా నామినేషన్లు దాఖలు చేసేం దుకు సిద్ధమవుతున్నారు. ఆ తర్వాత ఒక ఏకాభిప్రాయానికి వచ్చి విరమించుకునేవారు రంగం నుండి వైదొలిగి పార్టీ హై కమాండ్ నిర్ణయించినవారు పోటీలో నిలవనున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మొదటి , రెండవ, మూడవ విడతలో ఎన్ని గ్రామాలలో ఎన్నికలు నిర్వహించాలి అనే వివరాలు ఇంతకుముందే అధికారులు నిర్ణయించారు. అందుకు అనుగుణం గానే మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించ నున్నారు. పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేశారు. ఎన్నికల సిబ్బందిని కూడా ఇంతకు ముందే నియ మించి శిక్షణ కూడా ఇచ్చారు. సమస్యాత్మక, అతి సమస్యత్మక గ్రామాలను కూడా గుర్తించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎంత మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలో అందుకు అనుగుణంగా నిర్ణయించారు. ఓటర్ల జాబితాలు కూడా సిద్ధం చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించటంతో మొదట విడత నామినేషన్ల స్వీకరణ కార్యక్రమ ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు. 2024 జనవరి 31న సర్పంచుల పదవీకాలం ముగిసిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 1 నుంచి ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలు ఉన్నాయి. కొంతకాలంగా కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన నిధులు నిలిచిపోయాయి. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల్లో సమస్యలు తిష్ట వేశాయి. ప్రత్యేక అధికారులు కూడా నిధుల సమస్యతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్ట లేని పరిస్థితి ఏర్పడింది.

ఎన్నికల షెడ్యూలు ప్రకటనతో కొద్ది రోజుల్లో తమ ఇబ్బందులు తొలగుతాయని అంటున్నారు. గ్రామపంచాయ తీలకు కేంద్రం నుంచి రావలసిన మూడు వేల కోట్ల నిధులు నిలిచిపోయాయి. ఇక ఎన్నికలు జరుగుతే నిధులు విడుదల చేస్తే గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టవచ్చు. గ్రామ పంచా యతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలతో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో అధికారులు కోడ్ అమలకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నారు. ఇక తనిఖీలు ఆ ముమ్మరం చేయనున్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కోడ్ పకడ్బం దీగా అమలు చేస్తామని అధికారులు అంటు న్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నగారా మోగడంతో వివిధ రాజకీయ పక్షాల శ్రేణులు ఎన్నికలకు సిద్ధమవుతున్నారు.

సూర్యాపేట జిల్లాలో గ్రామపంచాయతీల రిజర్వేషన్లలో, ఓటర్ల నమోదులో మహిళలే ముందు భాగంలో ఉన్నారు.

జిల్లాలోని 486 గ్రామపంచాయ తీలలో ఎస్టీ మహిళలకు 45, ఎస్సీ మహిళలకు 40, బీసీ మహిళలకు 27, జనరల్ కు 101 సర్పంచ్‌లు స్థానాలు రిజర్వ్ చేశారు. జిల్లాలో 6,94,815 మంది ఓటర్లు ఉండగా పురుషులు 3,40,743 మంది మహిళలు 3,54,050 మంది ఓటర్లు ఉన్నారు. మహిళా ఓటర్లే ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. ఇక జిల్లావ్యాప్తంగా ప్రకటించిన రిజర్వేషన్ల ప్రకారం ఎస్టిలకు 111 సర్పంచ్ల స్థానాలు రిజర్వ్ చేశారు. ఎస్సీలకు 91 స్థానాలు, బీసీలకు 66 స్థానాలు, అన్ రిజర్వ్ కు 218 స్థానాలు రిజర్వేషన్ చేశారు. ఇక నేటి నుంచి గ్రామాల్లో పొలిటికల్ హీట్ మరింత పెరగనుంది.

## ఎన్నికల విధులను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

**(మొదటి పేజీ తరువాయి..)**

చెప్పారు. ముఖ్యంగా విద్యుత్, తాగు నీరు, ర్యాంపులు, తదితర సౌకర్యాలు చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగ స్వాములైన అధికారులు ,సిబ్బంది ఎన్నికల విధులు అత్యంత బాధ్యతతో నిర్వహించాలని,ఎన్నికల విధుల్లో ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం వహించినా విధులకు హాజరు కాకపోయినా సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్. జె శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, జడ్పీ సీఈవో శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, ఎంపీడీవోలు, ఎంపీఓలు హాజరయ్యారు.

## డాక్టర్లు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

ఉండాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. యాదగిరిగుట్ట మండలం వంగపల్లి పల్లె దవాఖానని మంగళవారం జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసారు. అందులో భాగంగా విధులకు హాజరు కాని ఎమ్.ఎల్.ఎచ్.పి నీలిమకు షోకాజ్ నోటీస్ జారీ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పల్లె దవాఖానలో సిబ్బంది రెగ్యులర్‌గా విధులకు వస్తున్నారా లేదా అని ఆరా తీసి ఉన్నత అధికారులకు సమాచారం ఇవ్వకుండా విధులకు హాజరు కాని ఎమ్.ఎల్.ఎచ్.పి నీలిమకి షోకాజ్ నోటీస్ జారీ చేశారు.సిబ్బంది అందరూ అందుబాటులో ఉండి వివిధ రకాల సమస్యలు పై ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన సేవలందించాలన్నారు. ఆసుపత్రికి వచ్చిన వృద్ధురాలు సోమక్కతో ఎందుకు వచ్చారని అడుగుతూ,డాక్టర్లు సమయానికి మందులు ఇస్తున్నారా, మంచిగా వైద్యం చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. మహిళ సంఘాల ద్వారా ఇందిరమ్మ చీర తీసుకున్నవా అని అడిగి తెలుసుకొని, వృద్ధురాలు తీసుకోలేదని తెలుపడంతో వెంటనే మహిళ సంఘాల సభ్యులకు చెప్పి సోమక్కకి ఇందిరమ్మ చీర అందజేశారు.చీర రంగు, నాణ్యత చాలా బాగుందని వృద్ధురాలు ఆనందం వ్యక్తం చేసింది. ఇచ్చిన ఇందిరమ్మ చీర రేపు ధరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు,

## ముదిమి"లో ఊతం..!

**(మొదటి పేజీ తరువాయి..)**

తల్లిదండ్రులు సంపాదించిన ఆస్తులే తప్ప వారి బాగోగులను పట్టించుకొని కొడుకులకు సరైన బుద్ధి చెప్పే చట్టం అమల్లోకి వచ్చింది. పిల్లలపై ఎంతో నమ్మకంతో ప్రేమతో ఆస్తిని గిఫ్ట్ డీడ్ చేసిన తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తున్న కొడుకులపై కలెక్టర్లు సంక్షేమ చట్టంలో పొందుపర్చిన అస్త్రాలను ప్రయోగిస్తున్నారు. ఈ విషయంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మొదటి వరుసలోనే నిలిచారు. కూడు పెట్టని కొడుకుల నుంచి గిఫ్ట్ డీడ్ చేసిన ఆస్తిని తల్లిదండ్రులకే "రిటర్న్ గిఫ్ట్" ఇచ్చి వారికి చట్టం పవరేంటో కొడుకులకు చూపించారు. యాదాద్రి భువనగిరిజిల్లా వలిగొండ మండలం అరూర్ గ్రామానికి చెందిన సీనియర్ సిటిజన్ కందాడి జనార్దన్ రెడ్డి 80 సంవత్సరాలు అనే వ్యక్తి 2024 సంవత్సరం లో తన కుమారుడుకి 18 ఎకరాల 16 గుంటల భూమిని దాన పూర్వకంగా గిఫ్ట్ డీడ్ ఇవ్వడం జరిగింది. కానీ తనని చూడట్లేదని, బాగోగులు పట్టించుకోవట్లేదు అని కందాడి జనార్దన్ రెడ్డి మెయింటెనెన్స్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ ద పేరెంట్స్ /సీనియర్ సిటిజన్ ఆక్ట్ 2007 లోని సెక్షన్ 23 ప్రకారం అట్టి 18 ఎకరాల 16 గుంటల స్థలం గిఫ్ట్ డీడ్ ని రద్దు చేయవలసింది గా జిల్లా కలెక్టర్ కు అప్పీల్ చేసుకోగా సుదీర్ఘ వాదోప వాదనలు విన్న తర్వాత సీనియర్ సిటిజన్స్ అయిన తల్లి దండ్రులను చూసుకోవట్లేదు అని నిర్ధారణ అయినందున అట్టి 18 ఎకరాల 16 గుంటల భూమి గిఫ్ట్ సీడ్ ని రద్దు చేశారు.తల్లిదండ్రుల సంరక్షణ పిల్లల బాధ్యత అని అది విస్మరిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఒక హెచ్చరిక సమాచారం పంపడంతో కన్న కొడుకులతో వృద్ధాప్యంలో చీదరింపులకు గురిచేసే కుమారులకు, కుమార్తెలకు కనువిప్పు కలిగించినట్లయ్యిది. ఇదే ఇబ్బందులను ఎదుర్కొంటున్న ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన సీనియర్ సిటిజన్స్ ధర్మ రమణమ్మ సోమిరెడ్డి దంపతులు, తాము కనిపెంచి పెద్ద చేసిన కొడుకులు తమ బాగోగులు పట్టించుకోవడంలేదని, జీవన భృతి కూడా ఇవ్వడం లేదని, న్యాయం చేయాలనివారు కలెక్టర్ కు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో విజ్ఞప్తిచేశారు. తాము కష్టపడి సంపాదించిన సుమారు 12 ఎకరాలభూమిని ఇద్దరు కొడుకులకు సమానంగా పంపిణీ చేసామని,అట్టి భూమిని తిరిగి మా పేరు మీదకు మార్చాలని వారు కలెక్టర్ ను కోరారు.వృద్ధుల బతుకులు కొడుకుల చేతిలోనే బంధీ...ప్రస్తుతం జిల్లాలో ఇలాంటి ఫిర్యాదులు రోజు రోజుకు పెరుగుతున్నాయని అధికారులు చెబుతున్నారు. నవ మాసాలు మోసి కని పెంచిన పిల్లలే వృద్ధులను కనీసం చూసుకునే పరిస్థితి లేకపోవడం విచారకరం.వృద్ధుల పట్ల పిల్లల బాధ్యత చట్టపరంగా ఉంది.దాన్ని నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వం జోక్యం తప్పదని స్పష్టత.గిఫ్ట్ డీడ్ ఇచ్చిన తల్లిదండ్రులు కన్నీరుతో తిరిగే రోజులు ముగియాలి.వృద్ధాప్యం భారంగా ఉండకూడదు. వారికి ఆసరాగాఈ చట్టం.. ఒక పెద్ద ఊతం అయ్యింది.

## వడ్డీ లేని రుణాలతో మహిళల పొదుపు శక్తి, వ్యాపార దక్షత పెరుగుతోంది

**కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు**

**మహిళా శక్తితో జిల్లా అభివృద్ధి వేగవంతం అవుతుంది**

**జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

కొత్తగూడెం, నవంబర్ 25 (ప్రభాతవార్త):

మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం మంగళవారం కొత్తగూడెం క్లబ్ లో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా రూ.304 కోట్ల విలువైన వడ్డీ లేని రుణాలు విడుదల కావడం మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడుతుందని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ప్రతికూలంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి, రేషన్ కార్డుల మంజూరు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు వంటి సంక్షేమ పథకాలు ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయని అన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, మాట్లాడుతూ..జిల్లాకు మొత్తం రూ.10 కోట్లు 74 లక్షల విలువైన వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం మంజూరు చేసింది అని తెలిపారు. అశ్వరావుపేటకు రూ.2.70 కోట్లు, భద్రాచలంకు రూ.1.51 కోట్లు, కొత్తగూడెంకు రూ.1.97 కోట్లు, పినపాక రూ.2.66 కోట్లు, ఇల్లందుకు రూ.1.38 కోట్లు కేటాయించగా, మొత్తం 11,423 మహిళా సంఘాలకు లబ్ధి చేకూరిందని వివరించారు. రుణాలను సమర్థవంతంగా వినియోగించుకొని కొత్త పరిశ్రమలను స్థాపించి మహిళా కుటుంబాలు ఆర్థికాభివృద్ధి సాధించాలని సూచించారు. జిల్లా వైపు రాష్ట్ర, జాతీయ స్థాయి పరిశ్రమలు ఆసక్తి గా చూస్తున్న నేపథ్యంలో మహిళా సంఘాలు కొత్త సాంకేతిక పద్ధతులను, ప్రయోగాత్మక యూనిట్లు, మరిన్ని ఏర్పాటు చేస్తే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. జిల్లాలో 50 శాతం అటవీ ప్రాంతం ఉన్న నేపథ్యంలో అటవీ ఉత్పత్తుల ఆధారంగా మరిన్ని యూనిట్లు స్థాపించేందుకు మహిళలు ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు. ఫర్నిచర్ తయారీ శిక్షణలో మహిళల అధిక పాల్గొనడం మహిళా శక్తి ప్రతిభకు సాక్ష్యమని అన్నారు.

# మావోయిస్టులకు లొంగుబాటు తప్పదు

**నారాయణపూర్ జిల్లాలో 28 లొంగుబాటు**

**మీడియా సమావేశంలో బస్తర్ ఐజి సుందర్‌రాజ్**



చర్ల,నవంబర్ 25,(ప్రభాతవార్త)

మావోయిస్టు ముఖ్యనేతలు దేవ్ జీ కేంద్ర కమిటి సభ్యుడు రాందార్ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటి సభ్యుడు బర్సె దేవా మరికొంత మంది మావోయిస్టులు కూడా లొంగిపోవాలని బస్తర్ ఐజి పట్టిలింగం సుందర్ రాజ్ సూచించారు.నారాయణ పూర్ జిల్లా మంగళవారం 28 మావోయిస్టులు లొంగిపో యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో శాంతిని నెలకొల్పేందుకు పునరావాస విధానం అమలుచేస్తుంది అని ఈ పథకానికి ఆకర్షితులై అనేక మంది ఇప్పటికే లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసారని అన్నారు.లొంగిపొయిన 28మందిలో 19మంది మహిళా మావోయిస్టులు ఉన్నారని వీరందరిపై 89లక్షల రివార్డు ఉందని అన్నారు. లొంగిపోయిన వారిలో పిఎల్ జి ఏ 6 బెటాలియన్ సభ్యుడు ఏరియా కమిటి సభ్యుడు మిలటరీ ప్లాటూన్ కమిటి సభ్యులు సైనిక్ ప్లాటూన్ సభ్యులు ఎస్ జడ్ సిఎం భాస్కర్ గార్డు బృందం సరఫరా సభ్యుల బృందం ఎల్ ఓ ఎస్ కమిటి మెంబర్లు ఉన్నారని తెలిపారు.నారాయణపూర్ జిల్లా పోలీసులు భద్రతా బలగాల సమన్వయంతో సత్ఫలితాలు సాదిస్తున్నారని అన్నారు.

ఈ సమావేశంలో కలెక్టర్ పతిష్టా మమగై రాబిన్సన్ గుడియా నారాయణపూర్ ఐఎఎస్ శ్రీమతి ఆకాంక్ష శిక్ష ఖల్కో జిల్లా పంచాయతీ అధికారి రోషన్ సింగ్ అస్వాల్ సిఆర్ పిఎఫ్ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమమే ప్రజాప్రభుత్వం ధ్యేయం

**కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా కర్తవ్యం**

**దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్**

**దేవరకొండ (పెద్ద అడిశర్లపల్లి) 25 నవంబర్ ప్రభాతవార్త:** స్వయం సహాయక మహిళా సంఘాలను బలోపేతం చేయాలన్న తలంపుతో రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీలో భాగంగా మంగళవారం ఆయన దేవరకొండ నియోజకవర్గం లోని వైష్ణవి ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గానికి సంబంధించి 11.93 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను మహిళా సంఘాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాలు బాగుంటే కుటుంబా లు బాగుంటాయని, తద్వారా గ్రామాలు, జిల్లా బాగుపడుతుందని అన్నారు. గడచిన 10 సంవత్సరాలలో గత ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను ఇవ్వలేదన్నారు. తమ ప్రభుత్వం వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలో ఉన్నప్పటి నుండి మహిళా సంఘాలను పటిష్టం చేసేందుకు కృషి చేస్తున్నదని తెలిపారు. మహిళలు తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లిస్తున్నందున బ్యాంకర్లు కోట్లాది రూపాయలను మహిళలకు రుణంగా ఇస్తున్నారని, ఇది వారిపైఉన్న విశ్వాసం



,నమ్మకానికి నిదర్శనమని అన్నారు. వడ్డీ లేని రుణాలతో పాటు బ్యాంకు లింకేజీ కింద పెద్ద మొత్తంలో రుణాలను ఇవ్వడం జరుగుతున్న దన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని ,మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యంతో పాటు, బస్సు కొనుగోలు ద్వారా ఆదాయం వచ్చేలా ప్రభుత్వం ఆకాశం కల్పించిందని, అలాగే నల్గొండలో మహిళా సంఘాలకు పెట్రోల్ పంపు నిర్వహణ కల్పించడం జరిగిందని, భవిష్యత్తులో దేవర కొండకు సైతం పెట్రోల్ పంపును ఏర్పాటు చేయిస్తామని తెలిపారు .రానున్న రోజుల్లో మహిళా సంఘాలు బలోపేతం కావాల్సి ఉందని, సంఘాల సమస్యలను తీర్చి వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. నియోజక వర్గం లో ప్రస్తుతం 61,000 మంది స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉన్నారని, 5000 పైగా సంఘాలు ఉన్నాయని తెలిపారు .సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా అర్హులైన వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా ,రేషన్ కార్డులో పేరు ఉన్న ప్రతి ఒక్కరికి ఆరు కిలోల సన్నబియాన్ని ఇస్తున్నదని, సన్న బియ్యంతో పాటు , సన్న ధాన్యం పండించే రైతులకు 500 రూపాయల బోనస్, రైతు భరోసా వంటివి అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. నిరుపేదలకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇస్తున్న దని, దేవరకొండ నియోజకవర్గం లో మొత్తం 17 వేల ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నదే లక్ష్యం గా పెట్టుకున్నామని ఆయన వెల్ల డించారు. గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్ ,తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, దొంతం అలివేలు సంజీవ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పార్లమెంటు కో కో ఆర్డినేట్ సిరాజ్ ఖాన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యూనుస్, శితిద్బి చైర్మన్ జాల నర్సింహా రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు బాధ్య నాయక్, నాగభూషణ్, ఎల్లయ్య యాదవ్, మాజీ జడ్పీటీసీ అరుణ సురేష్ గౌడ్, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి,బిక్కు నాయక్, గోవిందా యాదవ్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యాయులు కొర్ర రాంసింగ్ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి,మల్లా రెడ్డి, కాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, హౌసింగ్ శిదీ రాజ్ కుమార్, తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, మహిళా సమాఖ్య సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతివారం స్వచ్ఛ దేవాలయం సిబ్బందితో కలిసి మన గుడి స్వచ్ఛత పరిశుభ్రత

**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 25**

ఆలయ అభివృద్ధి స్వచ్ఛత పరిశుభ్రత తోనే మొదలవుతుందని ఆ మార్పుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరుతూ ప్రసిద్ధ శైవ క్షేత్రం చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థాన కార్యనిర్వహణ అధికారి సాల్వాది మోహన్ బాబు ప్రతి గురువారం "మన గుడి స్వచ్ఛత పరిశుభ్రత "అనే కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఆలయ సమూల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని నూతన కార్యనిర్వహణ అధికారిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ప్రకటించిన కార్యనిర్వహణాధికారి మనగుడి స్వచ్ఛత పరిశుభ్రత ని కార్యక్రమాన్ని ప్రతివారం గురువారం రోజున నిర్వహించాలని నిశ్చయించారు. కాగా గురువారం ఆలయ మహా మండపంలో వివిధ హెచ్1 ఎల్1 టెండర్ల వేలం ప్రక్రియ ఉన్నందువల్ల, ఈ కార్యక్రమాన్ని మంగళవారం రోజు ప్రారంభించారు. దేవాలయ సిబ్బంది అందరితో కలిసి ఆయన స్వయంగా దేవస్థానం పరిసరాలలో, మరియు గట్టుపై నుండి గట్టు కింద వరకు మెట్ల మార్గంలో, పార్కింగ్ స్థలం వద్ద,గట్టు కింద, విఘ్నేశ్వర సదన్ పరిసరాలలో పేరుకుపోయిన చెత్త, వ్యర్థములను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ సిబ్బందితో కలిసి పరిసరాల



పరిశుభ్రతను చేపట్టడం ఇకనుండి ప్రతివారం కొనసాగు తుందని, కేవలం ఆలయ సిబ్బంది గాక, భక్తులు కూడా దీనిని ఒక బాధ్యతగా స్వీకరించి పరిశుభ్రతను పాటించాలని కోరారు. చెత్తా చెదారాలను కేటాయించిన స్థలాలలోనే వేయాలని, ప్లాస్టిక్ వాడకాన్ని వీలైనంత వరకు తగ్గించి ఆలయ పరిరక్షణకు, పరిశుభ్రతకు సహకరించాలని కోరారు. ఆలయ స్వచ్ఛత మరియు పరిశుభ్రతకు నూతన కార్యనిర్వహణాధికారి చేపడుతున్న చర్యలు హర్షనీయం అని భక్తులు గ్రామస్తులు కొనియాడారు.

## స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా ఇవ్వాలి

**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 25** బీసీ రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎలక్షన్లకు పోతే రాష్ట్రంలో యుద్ధమే జరుగుతుందని, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ అన్నారు. స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి, 46 జీవోను రద్దు చేయాలని నార్కట్పల్లి బస్టాండ్ నుండి నల్గొండ చౌరస్తా వరకు విద్యార్థులు నాయకులుతో మహార్యాలీగా వచ్చి పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు.బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో బిజెపి రాష్ట్ర నాయకులు ఓరుగంటి వంశీ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్, ఎడ్ల మహాలింగం, కర్నాటి యాదగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ను అమలు చేయాలని,అది కాకుండా ఎలక్షన్లకు పోతే రాష్ట్రాన్ని అగ్నిగుండం చేసి పెద్ద ఎత్తున నిరసనలు చేస్తామని హెచ్చరించారు. 79 ఏళ్ల స్వతంత్ర తెలంగాణలో బీసీలకు ఈ రాష్ట్రంలో స్వతంత్రం రాలేదు, ఇంతవరకు ముఖ్యమంత్రులు కాలేదు,సరైన అంత స్థానంలో ఎమ్మెల్యేలు మంత్రులు కాలేదు, ఇప్పుడు సర్పంచులు అయితే గిట్ల ఓరుస్తలేదంటే ఈ రాజ్యం ఆటవిక రాజ్యం, రాజ్యాంగబద్ధంగా బీసీలకు 42 రిజర్వేషన్లు కల్పించాలని, ప్రభుత్వం ఇచ్చిన 46 జీవోను రద్దు చేయాలి,పార్టీలపరంగా రిజర్వేషన్లు ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదని నిన్నదించారు.ప్రజల చేత ఎన్నుకోబడి శాసనసభలో బీసీ బిల్లు పాసయింది. న్యాయపరంగా కూడా జీవోకు బలం ఉంది. ఉద్యమాన్ని ఉధృతం చేయాలని పిలుపు :స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ల సాధనకై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేయాలని జిల్లా పట్టణ, మండల కేంద్రాల్లో నిరాహార దీక్షలు, ధర్నాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా ఎలక్షన్లకు పోతే బీసీ చైర్మన్ రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో రాష్ట్ర బంద్కు పిలుపునిచ్చి పెద్ద ఎత్తున నిరసన చేసి ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తాం, బస్సులు దహనం చేసి రాష్ట్రాన్ని అగ్నిగుండం చేస్తామని హెచ్చరించారు. ఈ భారీ ప్రదర్శనలలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగోర్ల మోడీరాందేవ్, బిజెపి రాష్ట్ర నాయకులు ఓరుగంటి వంశీ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్, ఎడ్ల మహాలింగం, బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి, నరేందర్ రెడ్డి, దాసరి కృష్ణ, ఉపేందర్, మణికంఠ,భాస్కర్, ఉషశ్రీ ,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**కట్టంగూర్, నవంబర్ 25, ప్రభాతవార్త,**

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మండలంలోని ఐటిపాముల గ్రామానికి చెందిన ఊట్కూరు రమేష్( 42 ) ఈనెల 16న ఐటిపాముల గ్రామంలో జాతీయ రహదారి దాటుతుండగా కట్టంగూర్ నుంచి నకిరేకల్ వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ రమేష్ ను హైదరాబాదులోని ఎల్బీనగర్ కామినేని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినాడు. మృతుడి కుమారుడు జ్యోతిబస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై మునుగోటి రవీందర్ తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

**అదనపు కలెక్టర్ శ్రీనివాస్**



**తిప్పర్తి నవంబర్ 24 ప్రభాతవార్త** మండల పరిధిలోని రాజుపేట గ్రామంలో మంగళవారం రోజు ఐకెపి కి లారీల కొరత ఉందని తెలుసుకొని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలించి 17 శాతానికి తక్కువ ఉన్న ధాన్యాన్ని వెంటనే కాంటపెట్టించి లోడు చేయాలని ఐకెపి నిర్వాహకునికి తెలియజేయడంతో గత వారం రోజుల నుండి అరకొర లారీలు వస్తున్నాయని ఇప్పటికే నాలుగు లారీల ధాన్యాన్ని బస్తాలు నింపి సిద్ధంగా ఉంచామని లారీలు రాకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఐకెపి సెంటర్ నిర్వాహకుడు బ్రహ్మచారి తెలియజేశారు అదనపు కలెక్టర్ శ్రీనివాస్ వెంటనే లారీ కాంట్రాక్టర్కు ఫోన్ చేసి నాలుగు లారీలు పంపించవలసిందిగా కాంట్రాక్టర్ కి ఆదేశించారు ఈ కార్యక్రమంలో డీఎస్ఓ వెంకటేష్ డి ఎం హరి కృష్ణ డి సి ఓ పచ్య నాయక్ తహసిల్దార్ రామకృష్ణ డి టి ఎస్ దీపక్ జిపిఓ జాంగిర్ సొసైటీ సీఈఓ బిక్షమయ్య ఐకెపి సెంటర్ ఇన్చార్జి బ్రహ్మచారి మరియు రైతులు పాల్గొన్నారు

## మృతునికి నివాళులు, ఆర్థిక సహాయం అందజేత

**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 25**



నార్కెట్పల్లి పట్టణ కేంద్రానికి చెందిన జనగా రామలింగం అనారోగ్యంతో అకాల మరణం చెందారు. బుధవారం మండల మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. నివాళులర్పించిన వారిలో జనగా పెద్ద బిక్షం, మేడబోయిన రాంబాబు, ఏశబోయిన బద్రి,కొప్పు నరసింహ, తెలుసూరి నరసింహ, లింగాల రమేష్, బొబ్బలి లింగయ్య, జక్కల వెంకన్న, సర్వర్, చిలుక శ్రీను, దూదిమెట్ల వెంకటేశ్వర్లు, మేకల గోపాల్, జనిగా నరసింహ, చాపల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం కింద ఛత్తీస్గడ్ అధికారుల సందర్శన.



**యాదగిరిగుట్ట, నవంబర్ 25,ప్రభాతవార్త:**
యాదగిరిగుట్ట మండలం మహబూబ్ పేట గ్రామపంచాయతీ నందు ఎన్ ఐ ఆర్ డి పి ఆర్ శిక్షణ లో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన లో ఛత్తీస్గడ్ రాష్ట్రమునకు సంబంధించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అధికారులు సందర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్ ఐ ఆర్ డి కోర్స్ టీం తరపున ఎస్ కే హరీష్ రావడం జరిగినది. ఈ కార్యక్రమమును ఉద్దేశించి ఎంపీడీవో కే నవీన్ కుమార్, ఈసీ రాజశేఖర్ ఉపాధి కార్యక్రమాల ద్వారా మహబూపేట గ్రామంలో చేపట్టినటువంటి అభివృద్ధి కార్యక్రమముల గురించి టీం సభ్యులకు వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్ పి ఓ చంద్రశేఖర్ ,ఎ పి ఓ నరసయ్య , సాంకేతిక సహాయకులు వెంకటనారాయణ రెడ్డి , గ్రామపంచాయతీ కార్యదర్శి సంజయ్ రమేష్, గ్రామ పెద్దలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఇంద్ర క్రాంతి పథకం సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగినది.

## ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ



**తుర్కపల్లి, నవంబర్ 25 ప్రభాతవా ర్త**
తుర్కపల్లి మండలం కోనాపురం దయ్యం బండ తండా గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరరావుగా చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అన్నారు మహిళ ఉన్నతే తెలంగాణ ప్రగతి అనే నినాదంతో రాష్ట్రంలోని మహిళలను గౌరవించాలని ఉద్దేశంతో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మహిళా స స్వయం సహాయక సంఘాల సభ్యులకు చీరలను పంపిణీ చేయడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మహిళా శాఖ అధ్యక్షురాలు తుమ్మల మమతా తిరుపతిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నీల నర్సింలు, మదర్ డైరీ పాల సొసైటీ చైర్మన్ పసుపుల కనకయ్య, మాడోత్తు నరేందర్ నాయక్ వాంకుడోత్ రాజు నాయక్, నవీన్ కుమార్, వాంకుడోత్ మహేందర్ పాల్గొన్నారు

## సులభ పద్ధతిలో బోధన చేయాలి



**నడిగూడెం, నవంబర్ 25, ప్రభాతవార్త :**
మండలం లోని తెల్లబల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమికోన్నత పాఠశాలల (భౌతిక శాస్త్రం) కాంప్లెక్స్ సమావేశం మంగళవారం జరిగింది . ఈ సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. పద్మావతి అధ్యక్షత వహించి మాట్లాడుతూ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులందరూ ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఉపయోగించి ప్రయోగ పద్ధతులను విద్యార్థులకు సులభంగా బోధించాలని సూచించారు. ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి బి .ఉపేందర్ రావు పాల్గొని మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు పాఠ్య ప్రణాళికలు తయారు చేసుకుని విద్యార్థులకు సులభమైన రీతిలో బోధిస్తూ వారికి పాఠశాల స్థాయి నుంచి ప్రయోగాల ఆవశ్యకతను వివరించాలని పాఠశాలకు పంపించిన ప్రయోగ దీపికలను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్పిలుగా రమేష్ బాబు మీరాజుద్దీన్ వ్యవహరించారు ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు శ్రీనివాసరావు యాకూబ్ అలీ మధుసూదన్ రెడ్డి రజిని సి అర్ పి నందిగామ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్ లో కె ఆర్ ఆర్ కళాశాల విద్యార్థినుల ప్రతిభ.

**. కోదాడ, నవంబర్ 25, ప్రభాతవార్త:**



స్థానిక కె ఆర్ ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల కు చెందిన బిఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని కాకాని. విజయ, బిఏ మొదటి సంవత్సరం చదువుతున్న వాంకుడోత్ గౌరీ లు తెలంగాణలోని హనుమకొండలో నవంబర్ 23న జరిగిన 11వ తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ పోటీలో జూనియర్స్ విభాగంలో బహుమతులు వి గౌరీ ద్వితీయ బహుమతి రీ..విజయ తృతీయ బహుమతి సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ పరిసరాని మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. బహుమతులు ప్రకటనలోపొందిన విద్యార్థినులు ఇద్దరినీ కళాశాల ప్రిన్సిపల్, పిడి పి ఫ్రాన్సిస్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్ ఎమ్ రఫీ, తి. రాజు లు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



## పులిచింతల ప్రాజెక్టును సందర్శించిన గురుకుల బాలికలు



**నడిగూడెం, నవంబర్ 25, ప్రభాతవార్త:**
స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల బాలికలు మంగళవారం పీఎం శ్రీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పులిచింతల ప్రాజెక్టును సందర్శించారు. జల విద్యుత్ కేంద్రాన్ని సందర్శించి విద్యుత్ తయారీని తెలుసుకున్నారు. విద్యుత్ ఇంజనీర్లు జల విద్యుత్తుగురించి విద్యార్థులకు వివరించారు. పులి చింతల ప్రాజెక్టు చరిత్రను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టు ఎన్ని క్యూసెక్కుల నీటి సామర్థ్యాన్ని కలిగి ఉంది తెలుసుకున్నారు. ఎన్ని గేట్ల ద్వారా నీరు ప్రవహిస్తుంది ఇంజనీర్లు వివరించారు. ప్రాజెక్టుకు 22 గేట్లు ఏర్పాటు చేశారు. ప్రాజెక్టు ప్రాధాన్యతను తెలియజేశారు. క్షేత్ర పర్యటన ద్వారా తెలియని విషయాలను తెలుసుకోవడంతోపాటు విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, వైస్ ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయులు వసంత, రజిని, భగీరథి, రాజేశ్వరి, కవిత, రమ, అనూష, మంజుల, వినోద తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత శిబిరానికి మానస ఎంపిక



**నడిగూడెం, నవంబర్ 25, ప్రభాతవార్త:**
స్థానిక కొల్లు లక్ష్మీనరసమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపిసి ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థినీ మల్లేపల్లి.మానస సోమవారం నల్లగొండలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ సమైక్యత శిబిరానికి వాలంటీర్ల ఎంపికలో భాషా పరిజ్ఞానం, కమ్యూనికేషన్ స్కిల్స్ ,సాంస్కృతిక అంశాల్లో అత్యంత ప్రతిభ కనబరిచి ఎంపికైనట్లు ఎన్ఎస్ఎస్ సమన్వయ అధికారి డాక్టర్ మద్దిలేటి పసుపుల తెలిపారు. మానస ఎంపిక పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డి.విజయ నాయక్ అభినందించారు..ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్. షేక్. జాన్ పాషా, కర్నాటి.శ్రీధర్ అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికైన మానస డిసెంబర్ 22 నుండి 28, 2025 వరకు ఎం.ఎల్.ఆర్ ఇనిస్టిట్యూట్ కుతుబుల్లాపూర్, హైదరాబాదులో నిర్వహించే ఈ శిబిరానికి హాజరు కానుంది.

## విశ్రాంత ఉద్యోగుల, ఉపాధ్యాయుల సంతాపం

**నడిగూడెం, నవంబర్ 25, ప్రభాతవార్త:**
ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, సీనియర్ పెన్షనర్ అట్లూరి సత్యనారాయణ రెడ్డి మృతి బాధాకరమని, ఆయన మృతి తీరనిలోటని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. మంగళవారం మండలంలోని కోడిపుంజుల గూడెంలో స్వర్గస్తులైన సత్యనారాయణ రెడ్డి కి రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ పక్షాన సంతాపం తెలిపారు .ఆయన మృతి పట్ల రావిళ్ళ సీతారామయ్య తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు నడిగూడెం మండల శాఖ అధ్యక్షులు ఎండి ఖలీల్ అహ్మద్, కార్యదర్శి లావూరి బాలాజీ, ఆర్థిక కార్యదర్శి ఎం డి ఇబ్రహీం, రిటైర్డ్ ఎంఈఓ జెట్టి రామిరెడ్డి , రిటైర్డ్ గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులు గజ్జి జగన్ మోహన్ రావు, రిటైర్డ్ జూనియర్ లెక్చరర్ శ్రీ జి చిన్న సోమయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఏ అప్పా రెడ్డి, రాంపల్లి వెంకటేశ్వర్లు, జి అనంత రాములు,ఎండి జానీ మియా, వై వెంకట్ రెడ్డి, ఎస్ కే హబీబుద్దీన్, పి వెంకట్ రెడ్డి, ఆర్ అప్పిరెడ్డి, డి అంజయ్య, వి రాములు, టి వెంకటేశ్వరరావు, కోదాడ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు వేనేపల్లి శ్రీనివాసరావు, పందిరి రఘువర ప్రసాద్ సంతాపం తెలిపారు.

# అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**మ్లోటకొండూర్, నవంబర్ 25, ప్రభాతవార్త:**
అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండల పరిధిలోని నాంచారి పేట గ్రామంలో మహమ్మద్ సబియా ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో ఆయన మంగళవారం పాల్గొని బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు, యటపోతును కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ పేదలకు పక్కా ఇల్లు కట్టించడమే ప్రభుత్వ లక్ష్యమని అందుకోసమే ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని చేపట్టామని అన్నారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఆలేరు నియోజకవర్గం రాష్ట్రంలోనే ముందుందని అన్నారు అన్ని రంగాలలో



మోటకొండూర్ మండలాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థు లను గెలిపించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అనంతరం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఇటీవల విద్యుత్ షాక్ తో మరణించిన మహమ్మద్ కరీం కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, నిమ్మని సుబ్రహ్మణ్యం మండల పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్, సత్యనారాయణ శర్మ,బుగ్గ కొమురయ్య, పైళ్ళ వినోద సుధాకర్ రెడ్డి, కుటుంబ సభ్యులు నాయకులు ఎం పీ ఓ చంద్రశేఖర్, అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి



**హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 25:**
విద్యార్థులు విద్యతోపాటు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని హాలియా ఎస్ ఐ సాయి ప్రశాంత్ అన్నారు. మంగళవారం 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా పెద్దపల్లిలో జరగబోయే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు నల్లగొండ జట్టుకు ఎంపికైన స్థానిక ఆకాంక్ష ఉన్నత పాఠశాల విద్యార్థి యోగేందర్ నాయక్ ను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, చదువుతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షి ఒచారు. అలాగే రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు, డైరెక్టర్ ఉన్నం శ్రీను బాబు, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మోదాల రవీందర్, మహమ్మద్ కరీం, వ్యాయామ ఉపాధ్యాయుడు ఆవుల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాల అందజేత




**పెద్దవూర నవంబర్ 25 ప్రభాత వార్త**
మండల పరిధిలోని నాయన వాని కుంట, తండా గ్రామాలలో యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మేకల శ్రీకాంత్.. ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమం అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గుర్తు చేశారు. పేదల సొంతింటి కల నెరవేరుతుందన్నారు. సన్న బియ్యం, రెండు లక్షల రూపాయలు రుణమాఫీ, వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల విద్యుత్తు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, కొత్త రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేసిందన్నారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని అధిక మెజారిటీ స్థానాలు గెలుపొందుతారు అని, కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులకు ప్రతి ఒక్కరికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దవూర పిఏసిఎస్ చైర్మన్ గుంటుక వెంకట్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రమావత్ పాండు నాయక్, రాఘవరెడ్డి, బొల్లిగొర్ల లింగయ్య, చిమట వెంకటేశ్వర్లు, కొట్టే మల్లేష్, మేకల శివశంకర్, జనపాటి సతీష్, రాజారాం నాయక్, కొట్టే వెంకటయ్య, కొట్టే శంకరయ్య, చందు నాయక్, మేకల నాగరాజు, పులి రవి, రమేష్ నాయక్, కొట్టే సాయికుమార్, రమేష్ నాయక్, మేకల లింగయ్య, వినోద్ నాయక్, పులి రామారావు, లక్ పతి, శ్రీను కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదుపరులు పాల్గొన్నారు.

# జాతీయ వెయిట్ లిఫ్టర్ కు సన్మానం



**త్రిపురారం. నవంబర్ 25, ప్రభాతవార్త:.**
జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్ ఎంపికైన మండల కేంద్రానికి చెందిన జెర్రిపోతుల మధు ను మంగళవారం నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈనెల 21 నుండి 23 వరకు 11వ తెలంగాణ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ జూనియర్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన తో పాటు సీనియర్ సిల్వర్ సాధించారు. 79 కేజీల విభాగంలో స్నాచ్, 115 కేజీల క్లీన్ అండ్ జెరా క్, 135 కేజీల టోటల్ 250 కేజీల బరువు ఎత్తిన 19 ఏళ్ల మధు మండల కేంద్రానికి చెందిన జెర్రిపోతుల నాగయ్య కుమారుడై నిరుపేద కుటుంబానికి చెందిన ఆయన వచ్చే ఏడాది జనవరిలో మధ్యప్రదేశ్ ని భోపాల్ లో జరిగే జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్ తెలంగాణ తరపున ఆడి తన ప్రతిభను ప్రదర్శించుకుంటారన్నారు. బాపట్లలో గల రాగాల రాహుల్,రాగాల వరుణ్ 2018 ఇంటర్నేషనల్ వెయిట్ లిఫ్టర్ బ్రదర్స్ దగ్గర శిక్షణ పొందుతున్న మధు కు పేదరికం అడ్డు రాకుండా దాతలు ముందుకొచ్చి సహాయం అందించాలన్నారు. అందుకు అవసరమైన సహాయాన్ని అందజేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు మర్ల చంద్రారెడ్డి తదితరులున్నారు.

## ధాన్యం కొనుగోళ్ళ ను పారదర్శకంగా చేపట్టాలి



**త్రిపురారం,నవంబర్ 25. ప్రభాతవార్త:.**
రైతులకు మద్దతు ధర అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్ళను పారదర్శకంగా చేపట్టాలని తహశీ ల్దార్ గాజుల ప్రమీల అన్నారు. మంగళవారం మండలంలోని చెన్నాయి పాలెం, అప్పలమ్మ గూడెం, డొంక తండ గ్రామాలలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమెను ధాన్యం కొనుగోళ్ళ సరళిని నిర్వాహకులను రైతులను అడిగి తెలుసుకుని రికార్డుల ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి మద్దతు ధరతో పాటు బోనస్ పొందాలన్నారు. రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కేంద్రాలను ఏర్పాటు చేయాలని, రైతులు నిర్వాహకులకు సహకరించాలన్నారు. సకాలంలో కాంటాలు వేసి ఎగుమతులు జరపాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఆమె వెంట ఫాక్స్ చైర్మన్ ధనావత్ జయరాం నాయక్, సిబ్బంది నాంపల్లి సైదులు, నిర్వాహకులు తదితరులున్నారు.

# స్థానిక సంస్థల్లో సత్తా చాటాలి

**హాలియా, ప్రభాతవార్త నవంబర్ 25:**
స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మహిళలు అండగా ఉండి సత్తా చాటాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం నల్గొండ జిల్లా హాలియా పట్టణంలోని చైతన్య ఫంక్షన్ హాల్ లో జరిగిన మహిళా సంఘాలకు వడ్డీ రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మహిళలు చూపిన ఆదరాభిమానమే కారణమన్నారు. మహిళలకు గౌరవం ఉండే విధంగా రాష్ట్రంలో కోటి మంది మహిళలకు నాణ్యమైన చీరలను పంపిణీ చేశామన్నారు.జిల్లాలో రూ 13 కోట్ల 16 లక్షల మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందిస్తుందని రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లా అత్యధిక రుణమాఫీ పొందిన రికార్డును సాధించిందన్నారు. గత కేసీఆర్ 10 ఏళ్ల పాలనలో మహిళా సంఘాలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి అంకితసత్యం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి మార్కెట్ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్ యాదవ్ మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్ మాజీ జెడ్పిటిసి రామేశ్వరి మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు చింతలచెరువు రంగమ్మ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు భాస్కర్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు బుచ్చిరెడ్డి పబ్బు గిరి హాలియా పట్టణాధ్యక్షులు వెంపటిశ్రీనివాస్ మాజీ ఫ్లోర్ లీడర్ చింతలచంద్రారెడ్డి నా నామనిసుధాకర్ కుందూరు రాజేందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భానుచందర్ రెడ్డి మాజీ అధ్యక్షుడు పగడాల నాగరాజు యాదవ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నకరికంటి సైదులు తక్కెళ్ళపల్లి సైదులు సింగారపు నగేష్ పిల్లి ఆంజనేయులు అలుగుల రమణారెడ్డి కోట నాగిరెడ్డి బూడిద విజయ్ గోవర్ధన్ ఏపిఎం లక్ష్మీ నారాయణ రాజేశ్వరి ఉడుతూరు జయమ్మ మాసమ్మ తరి మంగమ్మ కట్ల సైదమ్మ లలిత తదితరులు ఉన్నారు



## చిన్న గూడెంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

**పెద్దవూర నవంబర్ 25 ప్రభాతవార్త**



మండల పరిధిలోని చిన్న గూడెం గ్రామంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీడీవో ఉమాదేవి పర్యవేక్షి ఒచారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం రామ్ దాస్ నాయక్,సీ సీ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి విజయ నాయుడు, మహిళలు తదితరులు ఉన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం సభను విజయవంతం చేయాలి.

**త్రిపురారం, నవంబర్ 25. ప్రభాతవార్త:.**
కల్లు గీత కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 28న సూర్యాపేటలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు వేములకొండ పుల్లయ్య అన్నారు. బహిరంగ సభ సన్నాక సమావేశంలో భాగంగా మంగళవారం మండలంలోని దుగ్గేపల్లి గ్రామంలో బహిరంగ సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ హక్కుల సాధన కొరకు నిర్వహించే బహిరంగ సభ విజయవంతానికి ఇంటికో మనిషి ఊరికో బండితో భారీ ఎత్తున బహిరంగ సభకు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలోశేఖర్, వెంకటయ్య, సైదులు, జానయ్య తదితరులు న్నారు.

# కార్మికుల హక్కుల్ని కాలరాస్తున్న నూతన లేబర్ చట్టాలను రద్దు చేయాలి

**రామన్నపేట, నవంబర్ 25 ప్రభాతవా**



కార్మికుల హక్కుల్ని కాలరాస్తున్న నూతన లేబర్ చట్టాన్ని వెంటనే రద్దుచేసి కార్మికుల సంక్షేమాన్ని కాపాడాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గొరిగె సోములు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ల ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్లకు ఊడిగం చేసి కార్మికుల శ్రమను దోచుకునేందుకు, పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాసేందుకు బీజేపీ ప్రభుత్వం నూతన లేబర్ చట్టాన్ని తీసుకువచ్చిందని దీని మూలంగా కొట్లాదే మంది కార్మికులు ఇబ్బంది పడతారని అన్నారు. వెంటనే నూతన లేబర్ కోడ్ ను రద్దు చేయాలని లేని పక్షంలో ఢిల్లీ రైతు పోరాటంలా మరో కార్మిక పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నకిరేకంటి రాము,భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి వంగాల మారయ్య,గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు గాదె ఎల్లయ్య, హమాలి సంఘం అధ్యక్షులు మొటే అంజయ్య,ఏనుగ నర్సింహా, నాగటి అంజయ్య, యాదమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య నివారణ మన అందరి బాధ్యత

**బీబీనగర్, నవంబర్ 25 ప్రభాతవార్త:**
కాలుష్య నివారణ పౌరులుగా మనందరి బాధ్యత అని రాజు దీది సునీత దీది లు అన్నారు. మండలంలోని మహాదేవపురం గ్రామంలో గల బ్రహ్మకుమారీల సైలెన్స్ ప్రీ ట్రీట్ సెంటర్ ఆధ్వర్యంలో ఇంధన పొదుపు కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహన ఇంధనం వృథాతో కాలుష్యం మరింతగా పెరుగుతుందని,ఈ కట్టడికి అందరం బాధ్యతతో కృషి చేద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సమర్పిత అక్కయ్య అన్నయ్య లు సౌజన్య అక్కయ్య, గీత అక్కయ్య, స్వర్ణ లత, పద్మా, త్రిలోచన, స్వాతి, మానసా, అరుణ, జయశంకర్, అనంతలక్ష్మి కృ. కృష్ణ, నగారాణి తదితరులు పాల్గొన్నారు.

## మళ్ళీ ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా : మాజీ సర్పంచ్ శ్రీలత

మోటకొండూర్, నవంబర్ 25, ప్రభాతవార్త:



త్వరలో జరగబోయే గ్రామపం చాయతీ ఎన్నికల్లో మళ్లీ తనను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామ అభివృ ద్ధికి బాటలు వేసి జిల్లాలోనే నెంబర్ వన్ గ్రామంగా తీర్చిదిద్దటంతో పాటు ఆదర్శ గ్రామపంచాయతీగా అభివృద్ధి చేస్తానని మోటకొండూర్ మాజీ సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గతంలో అసాధ్యం అనుకున్న మండల కేంద్రాన్ని సుసాధ్యం చేసుకోగలిగా గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థలను నిర్మించుకు న్నాం ఇచ్చిన హామీలలో 80 శాతం పైగా అమలు చేసుకున్నాం ఉచిత మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేసుకున్నాం గ్రామ ప్రజలందరూ ఒక్కటై బొడ్రాయి పండుగ గ్రామ దేవతల పండగలు పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చుకున్నాం . ఎవరైనా చనిపోతే వారి సౌకర్యార్థం ఫ్రీజర్ బాక్స్ ఏర్పాటు చేసినం కేవలం పగలు మాత్రమే ఉండే మోటకొండూర్ ఆసుపత్రిని 24 గంటల ఆసుపత్రిగా మార్చుకోగలిగాం పారదర్శకమైన నీతివంతమైన పాలన అందించాం ఇచ్చిన హామీలే కాక ఇవ్వని హామీలు కూడా నెరవేర్చమని తెలిపారు. మీరు ఇచ్చిన ఈ ఒక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మన ఊరు పేరును నిలబెట్టడం కోసం ముందుకెళ్ళాను మళ్లీ ఆశీర్వదించి ఆదరిస్తే సర్పంచ్ గా ఆమె పేర్కొన్నారు. గెలిచిన వెంటనే మళ్ళీ ఉచిత మంచినీటి పథకాన్ని ప్రారంభిస్తారని హామీ ఇస్తూ మీ ఇంట్లో ఆడబిడ్డగా మీకు ఏ కష్టం వచ్చినా నేను నా కుటుంబం తోడుంటామని ఆమె పేర్కొన్నారు. గ్రామానికి స్వర్గపురి రథం, అంబులెన్సు ఏర్పాటు చేసామని ఆమె తెలిపారు.

## విద్యుత్ షాక్ తో మహిళ మృతి

బూర్గంపహాడ్ ,నవంబర్ 26, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల పరిధిలోని పినపాక పట్టినగర్ గ్రామంలో విద్యుత్ షాక్ తో మహిళ మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఈవిషయం పై స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జీవనోపాధి కోసం నడుపుకుంటున్న కిరాణా షాపులో విద్యుత్ షాక్కు గురై మేకల రమాదేవి(26) అనే మహిళ మృతి చెందింది. రోజు వారిలానే మంగళవారం యధావిధిగా వ్యాపారం నిమిత్తం షాపు మేకల రమాదేవి షాపును తెరిచేందుకు వెళ్లి షాప్ తలుపు పట్టుకోగా, అప్పటికే అందులో విద్యుత్ ప్రవహించడంతో ఆమెకు ఊహించని విధంగా విద్యుత్ షాక్ తగిలింది. విద్యుత్ షాక్ తగలటంతో ఆమె అక్కడిక్కకడే మృతి చెందింది. ప్రమాదవశాత్తు జరిగిన విద్యుత్ లీకేజీ కారణంగానే ఇనుప డోర్కు విద్యుత్ సరఫరా కావడంతో ఇలా జరిగిందనే అనుమానిస్తున్నారు.

## లెంకలపల్లి పాఠశాలను ఆకస్మికంగా తనకే చేసిన డీఈవో



.గట్టుప్పల్,మర్రిగూడ, 25 నవంబర్, ప్రభాతవార్త:

మండలంలోని లెంకలపల్లి పాఠశాలను జిల్లా విద్యాధికారి బిక్షపతి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో మూడవ తరగతి విద్యార్థిని చదువులో నైపుణ్యతను తెలుసుకునేందుకు వివరాలను అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో పాటు అన్ని రంగాలలో రాణించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఆయన వెంట ఉపాధ్యాయుడు జగదీష్ తో పాటు సిబ్బంది ఉన్నారు

## గుమ్మడవెల్లి కుంటలలో చేప పిల్లల పంపిణీ



కొండమల్లేపల్లి, 25 నవంబర్, ప్రభాతవార్త:

చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మత్స్య శాఖ ఆధ్వర్యంలో గుమ్మడవెల్లి గ్రామానికి వచ్చినటువంటి 45 వేల చాప పిల్లలను మంగళవారం మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ బోడ యాదయ్య, మాజీ ఎంపీటీసీ బొడ్డుపల్లి సైదులు ఆధ్వర్యంలో గ్రామంలోని ఉన్నటువంటి నాగల కుంట, ఎలగల కుంట, సున్నంకుంటల నీళ్లలో చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని రేపు జరగనున్నటువంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని అన్నారు. ఈ సంవత్సరం భారీ వర్షాలు కురవడంతో గ్రామాల్లో ఉన్నటువంటి కుంటలు, చెరువులు అన్ని నిండుకుండలా నిండి జల కలతో కళకళలాడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలంపల్లి దనయ్య,బచ్చనబోయిన శ్రీనివాస్, పంగ బలరాం, గ్రామపంచాయతీ సిబ్బంది బొడ్డుపల్లి కలమ్మ, శ్రీశైలం, నౌసు ముత్యాలు, వెంకటయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.




## సర్పంచుల పోటీ కోసం ఊపందుకున్న అభ్యర్థుల హడావుడి.

.గట్టుప్పల్, మర్రిగూడ, 25 నవంబర్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సర్పంచుల ఎన్నికలకు షెడ్యూలు జారీ చేస్తామన్నడంతో గ్రామంలో పోటీల అభ్యర్థుల సందడి తారాస్థాయికి చేరింది.మర్రిగూడ మండలంలో 18 మంది సర్పంచుల అభ్యర్థులు పోటీలలో ఉండగా, 170 వార్డులో ఎన్నికలు జరిపేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నట్లు తెలిసింది. మర్రిగూడ మండలంలో 2011 సంవత్సరం ఓటర్ల జాబితా ప్రకారం 33021 జనాభా ఉండగా, 30,785 మంది ఓటర్లు తమ ఓటు హక్కును గ్రామపంచాయతీలో వినియోగించుకోనున్నారు. ఈ తరుణంలో నూతనంగాగతంలో నూతనంగా ఏర్పడిన రాజపేట తండా గ్రామపంచాయతీ లో ఈసారి జనరల్ రిజర్వుగా అధికారులు వెల్లడించారు. దీంతో ఆ గ్రామంలో అరడజను పైగా పోటీ స్థాయిలో నిలబడేందుకు అభ్యర్థులు తనదైన శైలిలో అంతర్గతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. గ్రామంలో 853 ఓటర్లు ఉండగా ఈసారి సర్పంచ్ పదవిని దక్కించుకునేందుకు మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా పార్టీల అగ్ర నాయకుల తో చర్చలు జరుపుతున్నట్లు ప్రచారం వినిపిస్తుంది. జనరల్ రిజర్వ్ కావడంతో కులాలకతీతంగా, పార్టీలకతీతంగా మారగొని పెద్ద వెంకటయ్య, రామన్న, కొడాలి వెంకట్ రెడ్డి, బీమా నాయక్, సుధీర్, వినోద్ తో సహా కొంతమంది పేర్లు కూడా పోటీలకు రంగం సిద్ధంలో ఉన్నట్లు తెలిసింది. 20 లక్షల నుండి 50 లక్షల రూపాయల మేరకు గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం ఖర్చు చేస్తామని ఏకగ్రీవంగా గెలిపించుకునేందుకు ఆయా గ్రామాల ప్రజలను అభ్యర్థులు పరోక్షంగా, ప్రత్యక్షంగా ప్రకటించడం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న విషయం మర్రిగూడ మండల ప్రజల్లో చర్చనీయాంశమైంది.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన గౌడ సంఘం నాయకులు..

చండూరు 25, నవంబర్ ప్రభాతవార్త...

. చండూరు మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో పాలకూరి రామస్వామి గౌడ్ మరణించగా ఆయన పార్థివ దేహానికి గౌడ సంఘం నాయకులు పూలమాలలు నివాళులర్పించారు . గౌడ సంఘం అధ్యక్షుడు బోడ లవ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం చండూరు గౌడ సంఘం నాయకులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు వడ్డేపల్లి గోపాల్ గౌడ్, మాజీ అధ్యక్షులు బోయపల్లి రోశయ్య గౌడ్, బోయపల్లి హనుమంతు గౌడ్ ,ప్రధాన కార్యదర్శి మొగుదాల శేఖర్ గౌడ్ ,గౌరవ సలహాదారులు మాదగోని ఆంజనేయులు గౌడ్. పాలకూరి శ్రీను గౌడ్, యూత్ అధ్యక్షుడు మొగు దాల ప్రవీణ్ గౌడ్, ఉపాధ్యక్షుడు క్రాంతి గౌడ్, గౌడ కమిటీ సభ్యులు.. నల్ల వెంకట్ గౌడ్, మాదగోని రమేష్ గౌడ్,తా0దారి రవి గౌడ్ పాల్గొన్నారు..

## పుట్టినరోజు వేడుకలు



చండూరు రూరల్ 25, నవంబర్, ప్రభాతవార్త:

చండూరు మండలంలో గల నె ర్మట కాంగ్రెస్ పార్టీ నాయకులు బురకల ఎలక్షన్ పుట్టినరోజు వేడుకలను మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ని కట్ చేసి పలువురు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇ రిగి రాజు, కడారి లక్ష్మణ్ యాదవ్, చొప్పరి వెంకన్న, కల్లెట్ల మారయ్య , పడ సనబోయిన నగేష్, మాధగోని ప్రతాప్ , సోము కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు...

# వర్తక సంఘం పేరుతో దేవస్థాన ఆదాయానికి గండి.

యాదగిరిగుట్ట, నవంబర్ 25,ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం పరిధిలో ఎన్నో ఏళ్లుగా వర్తక సంఘం పేరుతో దుకాణాలు ఏర్పాటు చేసి తక్కువ కిరాయితో గుత్తాధిపత్యం చెలాయిస్తూ కొందరు బడా వ్యాపారులు మాత్రమే వ్యాపారాలు సాగిస్తున్నారని, దేవస్థానం అభివృద్ధిలో భాగంగా తమ విలువైన భూములను త్యాగం చేసిన యాదగిరిపల్లి వాసులకు మాత్రం దేవస్థానం నుండి ఏ మాత్రం ప్రయోజనం లేకపోవడం శోచనీయమని స్థానిక ప్రజా హక్కుల వేదిక నాయకులు విమర్శించారు. మంగళవారం వారు దేవస్థాన అధికారులకు పలు సమస్యలపై వినతిపత్రం అందజేసిన అనంతరం మాట్లాడుతూ వర్తక సంఘం అనేది కొంతమంది చేతుల్లో ఉండడం వలన కొండపైన వాళ్ల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ దేవస్థాన ఆదాయానికి గండి కొడుతున్నారని తెలిపారు. అదేవిధంగా స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు కూడా అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తున్నారని ఎంతో మంది భక్తులు అధికారులకు ఫిర్యాదు కూడా చేశారని పేర్కొన్నారు. కొంతమంది వ్యాపారులు కొండపైన తిష్ట వేసి ఎన్నో ఏళ్లుగా వ్యాపారం చేస్తున్నారని టెండర్ వేయకుండానే ప్రతీ సంవత్సరం కొంత శాతం పెంచుతూ రెన్యూవల్ చేసుకుంటున్నారని, దాని వల్ల ఆలయ అభివృద్ధిలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఇంటికొక ఉద్యోగం, దుకాణం కేటాయిస్తామని ప్రకటించిన వైటిడిఏ అధికారులు నేటి వారికు న్యాయం చేయలేదని దుయ్యబట్టారు. యాదగిరిపల్లి గ్రామంలో సుమారు 260 ఎకరాల భూమిని తీసుకున్నారని కానీ మా గ్రామం మాత్రం అభివృద్ధికి దూరంగా ఉందని, యువత ఉపాధి లేక ఖాళీగా ఉంటున్నారని, కావున కొండపైన వర్తక సంఘం రద్దు చేసి నూతనముగా టెండర్ వేయడం వలన దేవస్థానానికి కూడా సుమారు 10 కోట్ల ఆదాయం సమకూరుతుందని తెలిపారు. అదేవిధంగా అట్టి టెండర్లలో 80 యాదగిరిపల్లి గ్రామస్తులకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా హక్కుల వేదిక కమిటీ సభ్యులు వల్లాల రమేష్, బుగ్గ శ్రీకాంత్, సీస భాస్కర్, బాలరాజు, బూడిద నాగరాజు, నక్కల బాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో ఇద్దరికీ పదేళ్లు జైలు శిక్ష

కొత్తగూడెం లీగల్, నవంబర్ 25 ప్రభాతవార్త:

గంజాయి కలిగిన ఇద్దరికీ 10 సంవత్సరాల జైలు శిక్ష ఇద్దరికీ చెరొక లక్ష రూపాయల జరిమానా విధిస్తూ కొత్తగూడెం మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. సరిత మంగళవారం తీర్పు చెప్పారు. భద్రాచలం టౌన్ అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ బి . మహేష్ 2020 సెప్టెంబర్ 15 న ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీ చేయుచుండగా టాటా కంపెనీ మినీ గూడ్స్ వ్యాన్ అతివేగంగా వస్తుండగా ఆపి పరిశీలించగా 10 ప్లాస్టిక్ గంజాయి ప్యాకెట్లు 226.500 కిలోలు మొత్తం రూపాయలు విలువ రూ.33 లక్షల 97,250 కలిగినవి,ఒడిస్సా రాష్ట్ర మల్కానగిరి జిల్లాకు చెందిన సుజిత్ గోల్డర్, మనోజిత్ రాయి లను అదుపులోకి తీసుకున్నారు.

## గురు తేగ్ బహద్దర్ సాహిబ్‌జీకి ఘన నివాళులు

**చిట్యాల, నవంబర్ 25, ప్రభాతవార్త**



స్థానిక గురుద్వారాలో శ్రీ గురు తేగ్ బహద్దర్ సాహిబ్ జీ 350వ వర్ధంతిని స్థానిక శిక్కులు మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. శబద్ బాణీ కీర్తనలు భజనలు గావించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గురు ధర్మ ప్రచార పీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు బహదూర్ సింగ్ మాట్లాడుతూ కాశ్మీర్ హిందూ పండితులు భారతదేశ హిందువులను మరియు మా ధర్మ రక్షణ మీ ధర్మ సంస్థ శిక్కుమతం తోటే సాధ్యం అని శిక్కుమతధర్మ పీఠం తొమ్మిదవ గురువుగా ఉన్న శ్రీ గురు తేగ్ బహద్దర్ సాహిబ్ జీ వద్ద శరణు వేడితే ధర్మ పక్షమైన హిందువులకై నిలబడి ఆనాటి ప్రభువుల పాలనలో బలిదానమై హిందువులను కాపాడిన మానవతవాది అని కొనియాడారు. ఈ వర్ధంతి వేడుకలో సంత్ సింగ్ ప్రేమ్ సింగ్ కుల్దీప్ సింగ్ పరమేశ్వర్ సింగ్ సికిందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా స్వయం సహాయక సంఘాలకు ఊరట

**".ఎమ్మెల్యే వేముల వీరేశం**



**నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 25** నకిరేకల్ పట్టణంలోని శకుంతల ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మహిళా సంఘాలకు 15 కోట్ల 68 లక్షల వడ్డీ లేని రుణాలు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూమహిళల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి. మహిళను బలపర్చడం అంటే ఒక కుటుంబం, సమాజం, భవిష్యత్తు తరాలకు అండగా ఉండడమే...! మహిళ ఎదుగుదల అంటే ఒక ఇంటి గౌరవం కాదు.. ఒక రాష్ట్రం పురోగతి... మహిళా సంక్షేమమే ప్రజాప్రభుత్వం ధ్యేయం. కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా కర్తవ్యం. ఈ కార్యక్రమంలో డీశిదీత శిదీ శేఖర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ గుత్తా మంజులమాధవ్ రెడ్డి, నకిరేకల్ మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్, , స్థానిక కౌన్సిలర్లు గాజుల సుకన్య శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## రామలింగంకు నివాళులర్పించిన నాయకులు

**నార్కట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 25**



నార్కెట్పల్లి పట్టడం కేంద్రానికి చెందిన జనగా రామలింగం యాదవ్ అనారోగ్యంతో అకాల మరణం చెందారు. నార్కెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జేరిపోతుల భరత్ స్థానిక నాయకులు బుధవారం ఆయన మృతదేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు,నాయకులు వేముల నరసింహ, పుల్లెంల శ్రీనివాస్, ఎస్ కె సమ్మద్,బోడ శంకర్, జనిగ శంకర్, గెల్లి మల్లేష్,జిల్లా మల్లేష్,జిల్లా చిన్న,నరసింహ తదితరులు ఉన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణ మహోత్సవం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 25**

మండలం లోని చెరువుగట్టు నందు ల ఆర్చి వద్ద కొలువైయున్న సుబ్రహ్మణ్య క్షేత్రం లో నేడు షష్టి బుధవారం సందర్భంగా ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకములు, అనంతరం వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణ మహోత్సవములు అంగరంగ వైభవంగా నిర్వహించబడును అని ఆలయ వ్యవస్థాపక ధర్మాధికారి దౌలతాబాద్ వాసుదేవ శర్మ తెలిపారు. కళ్యాణ మహోత్సవం అనంతరం అన్నప్రసాద వితరణ ఉంటుందని, కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. దాతల సహకారంతో ఆలయ అభివృద్ధి, ఉత్సవాల నిర్వహణ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని, భక్తులు మరింత ఉత్సాహంగా ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు.

## చంద్రమ్మ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 25**



మండలంలోని నెమ్మాని గ్రామానికి చెందిన పైళ్ల నరసింహ మాతృమూర్తి పైళ్ల చంద్రమ్మ అనారోగ్యంతో అకాల మరణం చెందారు. నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం బుధవారం ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో పట్టణ అధ్యక్షుడు జేరిపోతుల భరత్ గ్రామ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ఠాపన

**నార్కెట్పల్లి ప్రభాతవార్త నవంబర్ 25**

నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలో గురిజ అశోక్ స్వామి నిర్మించిన ఎల్లమ్మ తల్లి, కాళికామాత దేవాలయంలో ఈనెల 27 గురువారం రోజు హనుమాన్, కాలభైరవ, సంతాన నాగుల, దేవతా విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ వ్యవస్థాపకులు తెలిపారు. అనంతరం హనుమాన్ మాలలు ధరించిన స్వాములకు బిక్ష ఏర్పాటు చేయనున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవీ దేవతల అనుగ్రహాలకు పాత్రులు కావాలని కోరారు.

## గీతన్న రణభేరి బహిరంగ సభను జయప్రదం చేయాలి



**కట్టంగూర్, నవంబర్ 25, ప్రభాతవార్త.** ఈనెల 28న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాలుగో మహాసభలు బహిరంగ సభను జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం కట్టంగూరు మండల గౌరవ అధ్యక్షుడు చౌగాని లింగయ్య గౌడ్ పిలుపునిచ్చారు. చెరువు అన్నారంలో గీత కార్మికులతో కలిసి మహాసభ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, గీత కార్మికుల పింఛన్ 4000 పెంచాలని కార్మికులకు ఎక్స్గ్రేషియా 10 లక్షలు పెంచాలని, పెండింగ్ లో ఉన్న ఎక్స్గ్రేషియా డబ్బులు విడుదల చేయాలని, సేఫ్టీ మోకులు కార్మికులకు అందరికీ ఇవ్వాలని ప్రతి సొసైటీకి 5 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించి తాటి ఈత వనం పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల నాయకులు మాజీ ఎంపీటీసీ కక్కిరేణి రామస్వామి, చౌగోని రాములు, చౌగోని సైదులు, కక్కిరేణి కనకయ్య, కక్కిరేణి వీరయ్య, కక్కిరేణి జానయ్య, కక్కిరేణి శంకర్, కక్కిరేణి కుమారస్వామి, కక్కిరేణి శివాజీ, చౌగోని సైదులు, భూపతి సదానందం, భూపతి నగేష్, గాజుల రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఫించన్ పంపిణీ కేంద్రం మార్పు

**చిట్యాల, నవంబర్ 25, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పట్టణంలోని వివిధ రకాల ప్రభుత్వ పింఛన్లను స్థానిక పోస్ట్ ఆఫీస్ లో ఇచ్చేవారు, జాతీయ రహదారి పనులు జరుగుతున్న ఫించన్ దారులకు ఇబ్బంది కలుగకుండా స్థానిక ఏడో వార్డు లోని యూనియన్ బ్యాంక్ పక్కన కమిటీ హాల్ లో లబ్ది దారులకు అందచేస్తున్నారు. వివిధ రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారుల చొరవతో మంగళవారం నుండి పింఛన్లు ఏడవ వార్డులో ఇంద్రనగర్ కాలనీ యూనియన్ బ్యాంక్ పక్కన గల కమిటీ హాల్లో అందచేశారు. డిసిసి కార్యదర్శి పోకల దేవదాసు, పోస్ట్ ఆఫీస్ మేనేజర్ అజయ్ కుమార్, పొన్నం లక్ష్మయ్య గౌడ్, పోలపల్లి సత్యనారాయణ, గంగాపురం గణేష్, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది యాదయ్య, రషీద్, ఫించన్ దారులు, కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

## గ్రామాలాల్లో మౌలిక సదుపాయాలకు కృషి

**ఎమ్మెల్యే వేముల వీరేశం**



**నకిరేకల్. ప్రభాతవార్త. నవంబర్ 25** గ్రామలాల్లో మౌలిక సదుపాయాకు కృషి చేస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, మంగళ వారం నాడు గోరెంకలపల్లి గ్రామంలో రూ. 20:00 లక్షలు వ్యయంతో నూతనంగా నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శంకుస్థాపన చేసి., మార్రూర్ గ్రామంలో 15:00 లక్షలు వ్యయంతో నూతనం గా నిర్మించనున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులకు మంగళపల్లి గ్రామంలో రూ. 20:00 లక్షల వ్యయంతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేసి., చందుపట్ల గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసి., మండలపురం గ్రామంలో రూ.195:00 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీట్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన., ఎమ్మెల్యే వేముల వీరేశంఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గుత్తా మంజులమాధవ్ రెడ్డి. మండల అధ్యక్షులు .ఏసు పాదం .గాధగోని కొండయ్య. వీరార్జున్ రెడ్డి.. ఒగ్గిడి శ్రీనివాస్ .అధికారులు, నాయకులు. తదితరులు పాల్గొన్నారు..

## చిట్యాల మండలంలో మొదటి దఫా లోనే పంచాయతీ ఎన్నికలు

**చిట్యాల, నవంబర్ 25, ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి దఫా ఎన్నికలు నల్గొండ చండూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని 13 మండలాల్లో జరగనున్నాయి. అందులో భాగంగా నల్గొండ డివిజన్ లోని చిట్యాల, నల్గొండ రూరల్, తిప్పర్తి, కనగల్, నార్కట్పల్లి, కట్టంగూర్, నకిరేకల్, కేతపల్లి, చండూరు డివిజన్ పరిధిలోని చండూరు రూరల్, మునుగోడు, గట్టుప్పల్, మర్రిగూడ ,నాంపల్లి మండలాలు ఉన్నాయి.

# మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు క్రమశిక్షణగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త నవంబర్ 25. మంగళవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 26 కోట్ల 34 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించేందుకు క్రమశిక్షణగా ఉండాలని, ధైర్యంగా ముందుకు వెళ్లాలని, ఇందుకు జిల్లా యంత్రాంగం తోడుగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని పథకాలను మహిళల పేరుపైన ఇస్తున్నదని, అందువలన మహిళలు ప్రతి అంశంపై మనసుపెట్టి నేర్చుకోవడంతోపాటు, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నల్గొండ జిల్లా ఇటీవల జాతీయస్థాయి అవార్డు పొందిందని, మహిళా సంఘాలు సైతం అవార్డు పొందే దిశగా కృషి చేయాలి అన్నారు. ప్రభుత్వం మహిళలకు పెట్రోల్ పంపులను అప్పగించిందని, నల్గొండ జిల్లా కేంద్రంలో చేపట్టిన పెట్రోల్ పంపును డిసెంబర్లో ప్రారంభిస్తామని, అలాగే తిప్పర్తి లో పెట్రోల్ పంపు ఏర్పాటు చేస్తామని, నల్గొండ,తిప్పర్తి మండలాలలో రైస్ మిల్లుల నిర్వహణకు మహిళా సంఘాల సభ్యులకు శిక్షణ ఇప్పించి ప్రారంభించేందుకు చర్యలు తీసు కుంటామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, పీడీలు నల్గొండ జిల్లా పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలోని 32 మండలాలో ఉన్న 22వేల 997 స్వయం సహాయక మహిళా సంఘాలకు డిసెంబర్ 2023 నుండి ఫిబ్రవరి 2025 వరకు అందించిన 66 కోట్ల 78 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కును ప్రదర్శించారు. డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి మాట్లా డారు. జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధులు, నల్గొండ నియోజకవర్గంలోని మండలాల మహిళా సమాఖ్య అధ్యక్షులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# గ్రామాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### గృహజ్యోతి పథకం ద్వారా పేదలకు ఉచిత విద్యుత్.. ..
### సబ్ స్టేషన్ నిర్మాణంతో లోవోల్టేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం
### గృహానికి, సేద్యానికి నాణ్యమైన విద్యుత్
### ఎమ్మెల్యే బాలు నాయక్



**చింతపల్లి (పి.ఏ.పల్లి)నవంబరు 25 ప్రభాత వార్త :** దేశాభివృద్ధిలో గ్రామాలే కీలకమని,ప్రజా ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక చొరవ చూపుతుందని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కుర్మేడ్ గ్రామంలో 1.91కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబోయే 33/11కేవీ నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులను. అదేవిదంగా మల్లారెడ్డి పల్లి గ్రామంలో 2.5 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబోయే 33/11 కేవీ నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు సంబంధిత అధికారులతో కలిసి ఎమ్మెల్యే బాలు నాయక్ శంకుస్థాపన చేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేవలం స్వప్రయోజనాల కోసం కొన్ని గ్రామాలకు మాత్రమే అభివృద్ధి చేశారని, మారుమూల గ్రామాల్లో ప్రజల అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణంతో లోవోల్టేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. గత ప్రభుత్వం సబ్ స్టేషన్ నిర్మాణం చేయకుండా తీవ్ర జాప్యంతో కాలయాపన చేసిందన్నారు.విద్యుత్ సమస్యతో బాధపడుతున్న గ్రామ ప్రజల దశాబ్దాల కల సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు.ఉపకేంద్రం నిర్మాణం పూర్తయ్యే తరవాత చింతపల్లి మండలంలోని గ్రామాలన్నింటికి నిరవధిక,నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతుందని, రైతులకు, చిన్న పరిశ్రమలకు, గృహాలకు పెద్ద ఎత్తున లాభం కలుగుతుందని తెలిపారు. గతంలో గ్రామాలలో సబ్ స్టేషన్లు దూరంగా ఉండటం వల్ల విద్యుత్ అంతరాయం ఏర్పడి, వృద్ధులు, చిన్న పిల్లలకు ఇబ్బందులు ఎదురయ్యేవని గుర్తు చేశారు.ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామంలో విద్యుత్ అంతరాయం ఉండకూడదనే తపనతో మారుమూల గ్రామాలలో సబ్ స్టేషన్ నిర్మాణాలను చేపట్టి, ఉచిత విద్యుత్ అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పారు.ఇప్పటికే గృహజ్యోతి పథకం ద్వారా పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందిస్తుందంటే అది కాంగ్రెస్ పార్టీ గొప్పతనమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగ భూషణం, మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్,మాజీ ఎంపీపీ భవాని పవన్ కుమార్,కుమార్, జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి,నల్గొండ పార్లమెంటు కో ఆర్డినేట్ సిరాజ్ ఖాన్ ,మాజీ వై స్ ఎంపీపీ యాచారం యాదగిరి గౌడ్, మాజీ జెడ్పిటిసి జటావత్ హరినాయక్. పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య,మాజీ ఎమ్మెల్యే ఊజ్జిని యాదగిరి రావు,విద్యుత్ శాఖ డిఈ విద్యాసాగర్,ఏడిఏ సైదులు, ఏఈ మురళి కృష్ణ,తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపిడిఓ సుజాత,కుర్మేడు మాజీ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్,. కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామప్రజలు పాల్గొన్నారు

# విద్యార్థినీలకు మహిళలకు రక్షణ కల్పించడంలో పాలకులు విఫలం

### కేంద్ర కమిటీ సభ్యులు మేడ బోయిన మమత

**నల్గొండ. ప్రభాత వార్త .నవంబర్ 25 ..** నల్లగొండ జిల్లా గర్ల్స్ కన్వెక్షన్ స్థానిక గిగినీ భవనంలో కుంచం కావ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగింది .ఈ కన్వెక్షన్ లో ముఖ్య అతిథిగా శీనీ।కేంద్ర కమిటీ సభ్యురాలు మేడ బోయిన మమత మాట్లాడుతూ దేశంలో గని రాష్ట్రంలో గాని విద్యార్థినిలపై మరియు మహిళలపై హత్యలు అగైత్యా లు లైంగిక వేధింపులు రోజు రోజుకు విపరీతంగా పెరిగి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో విద్యార్థుల పాత్ర చాలా గొప్పదని ఆడవారు వంటింటి కుందేలు కాదని సమాజంలో సగ భాగంగా అన్ని రంగాల్లోనూ రాణిస్తూ మగవారితో సమానంగా ఎంతో పనిచేస్తున్న నేటికీ సమాజం ఆడ వారిని బానిసల్లాగా చూడటం దుర్మార్గమన్నారు. ఈ సమాజంలో మహిళలపై జరిగే దాడులకు వ్యతిరేకంగా విద్యార్థులపై జరిగే లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నూతన గర్ల్స్ కమిటీ పని చేయాలని అన్నారు. విద్యార్థులు అధ్యయనం పోరాటంతో ముందుకు సాగాలని ఎంతోమంది విద్యార్థుల త్యాగ పోరాటం ఫలితంగా నిర్భయ చట్టాలు వచ్చిన అధికార పార్టీ నాయకులకు చుట్టాలుగా మారాయి తప్ప మహిళలకు రక్షణ కల్పించడంలో పాలకులు ఘోరంగా విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత విద్యార్థులు మాదకద్రవ్యాలకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకుంటే ఉన్నత స్థానాలకు ఎదిగవచ్చని సమాజంలో విద్యార్థులపై మహిళలపై దాడులు దౌర్జ న్యాలు తగ్గుతాయని అన్నారు. ముఖ్యంగా పోలీసు వారు షీ,టీమ్ లను అన్నీ జూనియర్ కళాశాలలో గురుకుల పాఠశాలలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అవగాహన సదస్సు లాంటి పెట్టి విద్యార్థుల్లో చైతన్యాన్ని నింపాలని కోరారు. సమాజంలో ఆడపిల్లలనే పుట్టనిద్దాం బ్రతకనిద్దాం ఎదగనిద్దాం చదవనిద్దాం అనే కాన్సెప్ట్ తో ప్రభుత్వాలు ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ .జిల్లా అధ్యక్షా కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మం పాటి శంకర్ .. జిల్లా ఆఫీస్ బేరర్స్ కుర్ర సైదా నాయక్,బుడిగ వేంకటేష్,కోరే రమేష్,ముస్కు రవిందర్,మారుపాక..కిరణ్ మూడవత్ జగన్ నాయక్, నల్లబెల్లి జగదీష్ , గోగు నవదీప్,సైఫ్ ,రియాజ్, అంజలి,మమత, సావిత్రి,.. రేణుకా,మనిషా పాల్గొన్నారు







# వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

చింతపల్లి (పి.ఏ. పల్లి)నవంబరు 25 ప్రభాత వార్త:



వైద్య ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందు బాటులో ఉండాలని డీఎంహెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వెంకటేశ్వర నగర్ పల్లె దవాఖానను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.సిబ్బంది సమయ పాలన పాటిస్తూ ,సీజనల్ వ్యాధుల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి,గర్భిణీలు,పిల్లలకు అందుతున్న సేవల గురించి ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.కేశ రవి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.వంశీకృష్ణ ,సూపర్వైజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్ .జి. ఓ. ఎస్. యూనియన్ సభ్యత్వ నమోదు

### నల్గొండ అర్బన్ యూనిట్ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ నందు సభ్యత్వ నమోదు ప్రారంభిం చిటి. ఎన్ .జి. ఓ. ఎస్. జిల్లా కార్యదర్శి .శేఖర్ రెడ్డి



**నల్గొండ. ప్రభాతవార్త. నవంబర్ 25** జిల్లా అధ్యక్షులు నాగిళ్ల మురళి ఆదేశాల మేరకు యూనియన్ నల్గొండ అర్బన్ యూనిట్ ఆధ్వర్యంలో .ఆర్.అండ్.బి.డిపార్ట్మెంట్లో సభ్యత్వ నమోదు ప్రారంభించారు ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా కార్యదర్శి ముఖ్య అతిథి శేఖర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ టీఎన్జీవోఎస్ యూనియన్ ఉద్యోగుల సమస్యల మీద నిరంత రాయంగా పోరాటం చేస్తుందని 11 యూనిట్స్ మరియు 54 ఫోరం కలిగి ఉన్న అతిపెద్ద సంఘంగా పొందిన యూనియన్ ఉద్యోగుల జేఏసీకి నాయకత్వం వహిస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమములో జిల్లా కార్యదర్శి జే శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు మరియు అర్బన్ యూనిట్ అధ్యక్షులు లక్ష్మయ్య, ,భాస్కర్ రాణదేవే ,రామకృష్ణారెడ్డి ,ఉదయ్ పాల్గొన్నారు

# పెరిక కుల సంఘం నల్గొండ మండల అధ్యక్షులుగా సుంకరి సతీష్ వర్మ

**నల్గొండ రూరల్ నవంబర్ 25, ప్రభాతవార్త:** నల్గొండ మండల పెరిక కుల సంక్షేమ సంఘం మండల నూతన కమిటీ అధ్యక్షులుగా మండలం లోని ఖాజీ రామారం గ్రామానికి చెందిన సుంకరి సతీష్ వర్మ ను నియమించినట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముత్తినేని శ్యాంసుందర్, కొనకంచి వీరరాఘవులు తెలిపారు. వారు మాట్లాడుతూ.. ఈనెల 23న పట్టణంలోని పెరిక విద్యార్థి వసతిగృహంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో నూతన కమిటీ ఎన్నికల్లో భాగంగా నల్గొండ మండల అధ్యక్షులుగా సుంకరి సతీష్ వర్మను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సుంకరి సతీష్ వర్మ మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన జిల్లా కమిటీ సభ్యులకు, కుల స్వసంఘీయులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కమిటీ నిర్వహించే కార్యక్రమంలో చురుకుగా పాల్గొని కుల సంఘాల బలోపేతానికి, ఐక్యతకు కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో నూతన గ్రామ కమిటీల పునః నిర్మాణానికి జిల్లా కమిటీ సహాయ సహకారాలతో పనిచేస్తానని అన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో లారీల కొరతను నివారించాలి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి

**బీబీనగర్ నవంబర్ 25 ప్రభాతవార్త:**

మండలంలోని వెంకిర్యాల, పల్లెగూడెం పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో లారీల కొరతను నివారించి లారీ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని వెంకిర్యాల, పల్లెగూడెం పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిపిఎం నాయకులు మంగళవారం పరిశీలించారు. గత ఐదు రోజుల క్రితం కాంటావేసి ధాన్యం బస్తాలు రైస్ మిల్లుకు పంపడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ లారీలు రాకపోవడంతో మార్కెట్లోనే దాన్యం బస్తాలు ఉన్నాయని, వర్షం వస్తే తడిసి ముద్ద అయ్యే పరిస్థితి ఉందని అన్నారు. హమాలీలు ఐదు రోజులు పని లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇట్టి విషయంపై ఆర్డిఓ కృష్ణారెడ్డి,



తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి తో మాట్లాడి వెంకిర్యాలకు మూడు, పల్లెగూడెంకు రెండు లారీలు చొప్పున పంపిస్తామని తెలిపారని అన్నారు. లారీ కాంట్రాక్టర్ యుద్ధప్రాతిపదికన లారీలను సమకూర్చాలని ఇంకా 20, 30 లారీలకు సంబంధించినటువంటి ధాన్యం మార్కెట్లో ఉన్నదని తెలిపారు. దీనిపై సంబంధిత అధికారులు దృష్టి సారించి రైతులకు ఇబ్బంది జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ నాయకులు మంద యాదగిరి, బూరుగుపల్లి ప్రవీణ్ సాగర్, నరేష్, గోపాల్, చింతకింది ముత్యాలు, అబ్దుల్ సమ్మద్ తదితరులు పాల్గొన్నారు.




## అంబేద్కర్, జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ

**బీబీనగర్, నవంబర్ 25 ప్రభాతవార్త:**



మండలంలోని జమీలా పేట గ్రామంలో జై భీమ్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, స్వాతంత్ర సమరయోధులు మాజీ కేంద్ర మంత్రి బాబు జగ్జీవన్ రామ్, తెలంగాణ తల్లి విగ్రహాలను మంగళవారం జై భీమ్ సేవా సంఘం సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ మహనీయుల ఆశయాలు అందరికీ ఆదర్శనీయమని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ల సమానత్వం, ఐక్యమ త్యం సిద్ధాంతలకు కట్టుబడి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ తీసుకోవాలని అన్నారు. కులమత, లింగ బేధాలు లేకుండా గ్రామంలోని ప్రతి ఒక్కరిని సమానంగా గౌరవించుకోవాలని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం మహనీయుల ఆశయాలు స్ఫూర్తిగా తీసుకొని కలసి పనిచేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బాల నర్సింహ్మా, ఉపాధ్యక్షులు బండారి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు ఊట్ల యాదగిరి, కోశాధికారి రొంపి నర్సింగరావు, సహాయ కోశాధికారి కృష్ణ, సభ్యులు ముత్యాలు, స్వామి, మహేష్, బాలరాజు, జై భీమ్ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ దే హవా కొనసాగుతోంది



**రామన్నపేట, నవంబర్ 25 ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని సర్వేల ప్రకారం బి.ఆర్.ఎస్ పార్టీ దే హవా కొనసాగుతోందని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య స్పష్టం చేశారు. మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టి ధైర్యం లేక ఎన్ని రోజులు కాలయాపన చేసిందని, స్వల్ప కాలంలో ఎక్కువ వ్యతిరేకత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూటగట్టుకున్నారని విమర్శించారు. బి.ఆర్.ఎస్ నాయకులకు ఉన్న అనుకూల పరిస్థితులను సద్వినియోగం చేసుకోవాలని, ఈసారి స్థానిక ఎన్నికల్లో గెలుపు గుర్రాలకే అత్యంత ప్రాధాన్యాతను కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి మోసపోయామని ఇప్పటికే ప్రజలు స్పష్టమైన అవగాహనతో ఉన్నారని, గత పది ఏళ్లలో కె.సి.ఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే మన పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెలరాములు, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్కా మాధవరెడ్డి, మాజీ ఎంపిటీసీలు సాల్వేరు అశోక్, వేమవరం సుదీర్ బాబు, దోమల సతీష్, గొరిగే నరసింహ, పున్న వెంకటేశం, మాజీ సర్పంచ్ కోళ్ల స్వామి, బందెల యాదయ్య ,జిల్లా నాయకులు బద్దుల రమేష్ ఎస్కె చాంద్ పట్టణ అధ్యక్షుడు పోతరాజు సాయి, నాయకులు బత్తుల వెంకటేశం, జంగిలి నరసింహ, బాలగోని నరసింహ, మంటి లింగస్వామి, కోళ్ల కిషన్, జాడ సంతోష్ ,బొడ్డు అలయ్య, పోతరాజు శంకరయ్య, ఆవుల నరేందర్, దాసరి శ్రవణ్, బండ శ్రీధర్ రెడ్డి ,ఆవుల శ్రీధర్, గర్దాసు విక్రం, గుండాల రాంబాబు, మామిళ్ళ అశోక్, బొల్లం సతీష్, పున్న వెంకటేశం, గంగుల రాఘవరెడ్డి, ముక్కామల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీలు చేపట్టిన జిల్లా కలెక్టర్

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

గ్రామంలో ఉన్న పిల్లలందరూ అంగన్వాడికి వచ్చేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఎం.హనుమంతరావు అంగన్వాడీ టీచర్ కు సూచించారు. మంగళవారం భువనగిరి మండలం కూనూరు గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..అంగన్వాడీలో మొత్తం ఎంతమంది పిల్లలు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఉన్న ప్రతి పిల్లవాడు అంగన్వాడీ కి వచ్చేలా చూడాలని అంగన్వాడీ టీచర్ కి సూచించారు. అంగన్వాడిలో ఉన్న పిల్లలతో మాట్లాడుతూ పిల్లలు పేర్లు అడిగి తెలుసుకొని, వాళ్ళు చెప్పిన పద్యాలు విని చాలా మంచిగా చెపుతున్నారని పిల్లలకు బిస్కట్స్ అందజేశారు. ప్రతిరోజు పిల్లలకు , గర్భిణి స్త్రీలకు పెట్టే ఆహారాన్ని పరిశీలించారు. అంగన్వాడీలో బరువు తక్కువ ఉన్న పిల్లల బరువు పరిశీలించి వారికి బాలామృతం ప్లస్ ఇస్తున్నారా అడిగి తెలుసుకున్నారు. మంచి పౌష్టిక, న్యూట్రిషన్ ఆహారాన్ని అందించాలన్నారు. గర్భిణి స్త్రీలు రోజు అంగన్వాడీ కి వచ్చి పాలు గుడ్లు తీసుకుంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు మంచి విద్యా



బుద్ధులు నేర్పిస్తున్న అంగన్వాడీ టీచర్ ను జిల్లా కలెక్టర్ సన్మానించారు. అనంతరం భువనగిరి మండలం కూనూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ మధ్యాన్న భోజనం పథకం కింద విద్యార్థులకి అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం ఈరోజు పెట్టే ఆహారం నాణ్యతతో పెట్టాలన్నారు. పాఠశాల ఆవరణలో మురుగు నీటితో కొంచెం బురదగా ఉన్నందున మట్టి పోసి చదును చేయాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.

## ఇందిరమ్మ ఇళ్లతో కల సహకారం

**వేములపల్లి నవంబర్ 25ప్రభాతవార్త :**



వాఇందిరమ్మ ఇళ్లతో నిరుపేదల సొంతింటి కల సహకారం అవుతుందని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, లు అన్నారు వేములపల్లి మండల పరిధిలోని అన్నపురెడ్డిగూడెం గ్రామానికి చెందిన చల్లమల్ల సందీప్ రెడ్డి గృహప్రవేశం మంగళవారం చేయగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ ఇల్లు మంజూరు చేయడంలో ప్రభుత్వం కట్టదిట్టంగా పనిచేస్తుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాళ్లకు ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిస్తుందని అన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్య ఇస్తుందని ఎమ్మెల్యే అన్నారు. కలెక్టర్ తో కలిసి ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశారు మహిళల ఆత్మగౌరవం పెంపొందించే లక్ష్యంతో చీరలు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, ఎంపీడీవో జితేందర్, ఎమ్మార్వో హేమలత, ఏపీఎం నాగలక్ష్మి మ్మ, సిసి లు గోపి, సురేందర్, పిసిసి డెలికేట్ చిరుమరి కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలికాంతరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రావు ఎల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కురుపయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్షి మ్మ, ఆర్ ఐ లు, కార్యదర్శులు, కాంగ్రెస్ మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరడం ఖాయం

### బిజెపి జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్

**భువనగిరి రూరల్ నవంబర్ 25 ప్రభాతవార్త :**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి కార్యకర్తలు కాషాయ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని జిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశాన్ని మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక ఎం ఎన్ ఆర్ గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం యొక్క నిధులు ఎంతగానో ఉపయోగపడ్డాయని మౌలిక వసతుల సదుపాయంలో కేంద్ర ప్రభుత్వ నిధులు కీలక భూమిక పోషిస్తున్న విషయాన్ని ప్రతి కార్యకర్త ప్రజలకు వివరించాలని అన్నారు. జిల్లా ఎన్నికల ప్రభరి పాశం భాస్కర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీ లతోపాటు వార్డుల్లోనూ భారతీయ జనతా పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. వారం రోజుల్లో అన్ని మండల లో సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నామని, ప్రతి గ్రామంలో కాషాయ జెండా ఎగిరేసే విధంగా కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు నరేంద్ర మోడీ వైపు చూస్తున్నారని త్వరలో జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా



ఎదుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేర్ల అశోక్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవీందర్, దాసరి మల్లేశం, పరిటాల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు పట్నం శ్రీనివాస్, పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, జనపల్లి శ్యాంసుందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు కాదూరి అచ్చయ్య, కొప్పుల యాదిరెడ్డి, చంద మహేందర్ గుప్తా, జిల్లా కార్యదర్శిలు మేడి కోటేష్, తడిసిన మల్లారెడ్డి, కామిటికారి కృష్ణ, మందు నరసింహారావు, రత్నపురం బలరాం, పట్నం కపిల్, కస్తూరి మాధురి, మాయ దశరథ, మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు సొంతింటి కళ సాకారం

**మాడుగులపల్లి, నవంబర్ 25ప్రభాత వార్త**

ఇందిరమ్మ రాజ్యం లోనే, అసలైన పేదలకు, సొంత ఇంటికళ సాకారం అవుతుందని, కేవలం కాంగ్రెస్ పాలన లోనే సాధ్యమని, పోరెడ్డి గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారురాలు పోరెడ్డి సత్తెమ్మ, గృహ ప్రవేశం కార్యక్రమంలో,స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే పేదలకు సొంతింటి కళ సాకారమవుతుందని,పేదలకు కోసం,మహిళల సంక్షేమం కోసం,రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీ లను, ఒక్కొక్కటిగా



అమలుచేస్తుందని, రానున్న పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ ను ఆదరించాలని మాట్లాడారు. అయన వెంట ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్, ఎమ్మార్వో, ఎంపిడిఓ, మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# పశు సంపదను కాపాడుకోవడం మనందరి బాధ్యత

**డాక్టర్ వి కే శర్మ మాడుగులపల్లి, నవంబర్ 25ప్రభాతవార్త**

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా,పశు సంపదనుకూడ కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందని, పశువులలో,చూడి నిలవడం, పశువులు ఎదకు వచ్చే సమయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్త లు,వంటి అంశాలపై,గర్భకోశ చికిత్స లలో ప్రత్యేక నిపుణులైన పశు వైద్యాధికారి ఉమ్మడి రాష్ట్ర మాజీ జాయింట్ డైరెక్టర్ వి కే శర్మ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం చెరువుపల్లి గ్రామంలో, ప్రత్యేక పశు వైద్య నిపుణులు వి కే శర్మ నెత్రుత్వం లో,దాదాపు 50 పశువులకు గర్భ కోశ పరీక్షలు నిర్వహించి, రైతులకు తగు సూచనలు చేసినట్లు, మండల




పశు వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ తెలిపారు. కార్యక్రమం లో, జిల్లా పశు వైద్యాధికారి జూలకంటి అశోక్ రెడ్డి, పశు విద్యాధికారులు, విక్రమ్ రెడ్డి, రాం రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, నాగేంద్ర, శ్రవణ్, సందీప్ కుమార్, గోపాల మిత్ర రవి, పాడి రైతులు సాంబిరెడ్డి, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లారీలు రాక కళ్లాల్లో మూలుగుతున్న ధాన్యం

**మాడుగులపల్లి, నవంబర్ 25ప్రభాతవార్త**



కాంగ్రెస్ ప్రభుత్వం,ప్రతిస్టాత్మకంగా రైతుల ప్రయోజనాల కోసం, రైతులకు మద్దతు ధర కల్పించడం కోసం,ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు,ఐకేపి కేంద్రాలలో వారం రోజులుగా,లారీలు రాక, ధాన్యం కాంటలు నిలిచి పోయినట్లు, స్థానిక చిరుమర్తి, ఆగమోత్కూర్ సెంటర్లలో ధాన్యం పోసిన రైతులు వాపోతున్నారు. లారీలను తెప్పించుటలో అధికారులు చేతులు ఎత్తేసినట్లు,ఐకేపీ సెంటర్ నిర్వాహకులు చెబుతుండగా,సదరు ధాన్యం రవాణాచేసే లారీల కాంట్రాక్టర్,చరవాణిలో సంప్రదించినా,ఇటు రైతులకు, అధికారులకు, ఎవరికీ అందుబాటులోకి రాక పోవడం తో,ఐకేపీ లలో ధాన్యం పోసిన రైతులు ఆందోళనలో, అయోమయానికి, రాత్రి, పగలు పడిగాపులు కాస్తున్నట్లు వాపోయారు.

# గూడూరులో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభం

**మిర్యాలగూడ, నవంబర్ 25. ప్రభాతవార్త:.**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేదింటి వారి సొంతింటి కల సా కారమో

తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ )అన్నారు. మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మొదటి విడతగా మంజూరైన 23 ఇళ్లలో 20 ఇండ్లు పూర్తయ్యాయని అందులో ఆకారం రేణుక శ్రీధర్ ఇంటి ప్రారంభో త్సవానికి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి ఆయన వెళ్లి నూతన గృహప్రవేశ దారులతో కలిసి సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో భాగంగా అర్హులేని ప్రతి వారికి రాజకీయాలకతీతంగా ఇండ్లు మంజూరు చేస్తామని పేదింటి వారు సొంతంగా గూడుకట్టుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, తహశీల్దార్ శ్రీరాముల సురేష్ కుమార్, ఎంపీడీవో శేషగిరి శర్మ, ఎంపీ ఓ మాతంగి రమేష్, గృహ నిర్మాణ శాఖ ఏఈ యమున, పంచాయతీ కార్యదర్శులు పాక రాజశేఖర్ యాదవ్, వెంకటరమణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిరుమరి కృష్ణయ్య, గాయం ఉపేందర్ రెడ్డి, కట్టబోయిన రామలింగయ్య, కట్టబోయిన రాము యాదవ్ తదితరులున్నారు.

# ఇసుక లోడింగ్ ఆలస్యం పై సబ్ కలెక్టర్ కి ఫిర్యాదు

**మిర్యాలగూడ, నవంబర్ 25 ప్రభాత వార్త**

మిర్యాలగూడ పట్టణంలోని చింతపల్లి ఎక్స్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన సాండ్ బజారులో మంగళవారం ఇసుక లోడింగ్ నిలిపి వేయడం పై బీజేపీ నాయకులు రతన్ సింగ్ నాయక్ సబ్ కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఆన్లైన్ లో ఇసుక బుక్ చేసినప్పటికి సాండ్ బజారు కేంద్రం నిర్వాహకులు, ఇసుక లోడ్ చేసే జేసీబీ కాంట్రాక్టర్ కి మధ్య సమన్వయం లోపించి ఇసుక లోడింగ్ నిలిపివేశారు. దీంతో ఇసుక బుక్ చేసిన నిర్మాణదారులు, కిరాయి కోసం వచ్చిన ట్రాక్టర్ యజమానులు సాయంత్రం వరకు ఖాళీగా ఉండాల్సి వచ్చింది. నిర్మాణ పనులు నిలిచి పోవడంతో పాటు రోజంతా ఖాళీగా ఉండాల్సి వచ్చిందంటూ ట్రాక్టర్ యజమానులు తీవ్ర అసౌకర్యనికి గురయ్యారు. లోడింగ్ నిలిపి వేయడం పై విచారణ జరిపి భవిష్యత్ లో ఇలాంటి ఘటన లు పునరావృతం కాకుండా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని రతన్ సింగ్ నాయక్ కోరారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**మిర్యాలగూడ, నవంబర్ 25 ప్రభాతవార్త**

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ని మంగళవారం మిర్యాలగూడ రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై ఎం. లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామ శివారు లోని కాల్వ నుంచి ఇసుక తరలిస్తున్నారనే సమాచారం మేరకు తనిఖీ చేస్తుండగా పోలీస్ వారిని గమనించిన ట్రాక్టర్ డ్రైవర్, ట్రాక్టర్ వదిలి పారిపోయాడు. రిజస్ట్రేషన్ నెంబర్ ఆధారంగా తడకమళ్ళ గ్రామానికి చెందిన యజమాని బత్తుల జానకిరాంరెడ్డి, డ్రైవర్ సైదులు పై కేసు నమోదు చేసిన చేసినట్లు తెలిపారు. అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని ఎస్ఐ పేర్కొన్నారు.

# నాణ్యమైన విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలి

**.ఫర్టిలైజర్స్ షాప్ లను తనిఖీ చేసిన డిఏఓ**

**మిర్యాలగూడ, నవంబర్ 25 ప్రభాతవార్త**

రైతులు నాణ్యమైన విత్తనాలనే కొనుగోలు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణ పరిధిలోని రైతు మిత్ర ఫర్టిలైజర్స్, సాయి మహేశ్వర ఫర్టిలైజర్స్, అమర్ సాయి ఫర్టిలైజర్స ఎంబి అక్కయ్య ఫర్టిలైజర్స్ షాపులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తప్పనిసరిగా నాణ్యమైన విత్తనాలనే కొనుగోలు చేయాలన్నారు.విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే ప్రతి సారి విక్రయ రసీదు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.విత్తనాల ఎమ్మార్పీ ధరలు, నాణ్యత వివరాలు పూర్తిగా పరిశీలించి కొనుగోలు చేయాలని కోరారు.తీసుకున్న రసీదులను పంట కాలం మొత్తం భద్రంగా ఉంచుకోవాలి అని సూచించారు.నాణ్యమైన



విత్తనాలు-ఎరువులనే విక్రయించాలని డీలర్లకు సూచించారు. నాణ్యతలో లోపాలు ఉన్నట్లయితే సంబంధిత డీలర్లపై శాఖ తరఫున కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రస్తుతం జిల్లాలో చలి తీవ్రంగా ఉన్నందున రైతులు విత్తనాలు నాటే కార్యక్రమాన్ని ఒక వారం రోజుల పాటు వాయిదా వేసుకోవడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఏ డి ఏ ధీరావత్ సైదా నాయక్, డీలర్లు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

**స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**భువనగిరి రూరల్ నవంబర్ 25 ప్రభాతవార్త:**

భువనగిరి మండలం నాగిరెడ్డి పల్లి జి ఎన్ పి ఫంక్షన్ హాల్ లో మంగళవారం స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరా మహిళ శక్తి చీరల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ప్రతి కార్యకర్త ప్రభుత్వం అమలు చేస్తున్న పనులను ప్రజలకు వివరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు హాజరు కాగా అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలకు చీరల పంపిణీ నిర్వహించారు. అనంతరం రాయగిరి లోని సోమ రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ లో మహిళా సంఘాలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళా సంఘాలు అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్,మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ్ సహకారంతో ధాన్యం ఆరబెట్టే యంత్రం

నేరేడుచర్ల నవంబర్ 25 ప్రభాతవార్త



రైతు సంక్షేమమే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మీ నర్సింహారావు అన్నారు. మంగళవారం స్థానిక మార్కెట్ యార్డ్ లో పౌరసరఫరాల, నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ చొరవతో స్థానిక మార్కెట్ కమిటీకి మంజూరైన ధాన్యం ఆరబెట్టే యంత్రాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ఆరబోసుకోవడంలో ఎదురవుతున్న ఇబ్బందులను అధిగమించేందుకు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు ప్రభుత్వం ఈ యంత్రాలను అందుబాటులోకి తీసుకవచ్చిందన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో మాత్రమే దాన్ని ఆరబెట్టే యంత్రం అందుబాటులో ఉండగా మంత్రి ఉత్తమ్ ప్రత్యేక శ్రద్ధ వహించి నేరేడుచర్ల మార్కెట్ కుమంజూరు చేయించారని అన్నారు. రైతుల ధాన్యం 17 తేమ శాతంగా మార్చేందుకు ఈ పరికరాన్ని అవసరమైతే వ్యవసాయ క్షేత్రాలకు తీసుకవెళ్లి ధాన్యాన్ని ఆరబెట్టుకునే అవకాశం ఉందన్నారు. ఆరబెట్టిన ధాన్యాన్ని అమ్ముకుంటే ప్రభుత్వ గిట్టుబాటు ధర రైతు లభిస్తుందన్నారు. ఈ యంత్రంలో ఒకేసారి 2.5 టన్నుల ధాన్యాన్ని ఆరబెట్టుకోవచ్చని దీనికి రెండు గంటల సమయం పడుతుందన్నారు, 20 లీటర్ల డీజిల్ ఖర్చు అవుతుందని పేర్కొన్నారు,ట్రయ్యల్ రన్ గా స్థానిక సహకార సంఘంధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకవచ్చిన పుల్లంబండ తండాకు చెందిన రమావత్ కిరణ్ ధాన్యాన్ని ఆరబెట్టారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేశ్ రెడ్డి, మార్కెట్ కార్యదర్శి టి. సన్ని,ఉపేందర్ , పగిడి నవీన్ ,వెంకట్ రెడ్డి, సమత, వెంకటేశ్వర్లు అమృతా రెడ్డిమార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాలకవీడు మండల రిజర్వేషన్ల పై సమీక్ష చేయాలి

హుజూర్ నగర్ టౌన్, న్యూబ్రి 25, ప్రభాతవార్త



రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా ఇటీవల ఆర్డిఓ కార్యాలయం కేంద్రంగా ఏర్పాటు చేసిన రిజర్వేషన్ల ప్రక్రియలో బీసీలకు జరిగిన అన్యాయం పట్ల సంబంధిత అధికారులు పునః పరిశీల చేసి బీసీల హక్కులను కాపాడాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. మంగళవారం హుజూర్ న గర్ లో ఆర్డీవో కార్యాలయం ముం దు బీసీ హక్కుల సాధన సమితి బీసీ జేఏసీల ఆధ్వర్య లో మోకా ళ్ళపై నిరసన,ధర్నా కార్యక్రమం లో ఆయన పాల్గొని మాట్లాడు తూ తెలంగా ణ రాష్ట్రం లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తెలంగాణ రాష్ట్రం లోని పలు బీసీ సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు జరుపుతుం టే, రాష్ట్ర ప్రభుత్వం 22 శాతం బీసీ రిజర్వేషన్ లు ఇస్తూ ఎన్నిక లు నిర్వ హించడం వల్ల బీసీల కు దామాషా ప్రాతిపదికన న్యా యం లేదని నిరసనలు ఆందోళ నలు చేస్తుంటే జిల్లా లో పాలక వీడు మండలంలో 22 గ్రామపం చాయతీల్లో, వార్డు సభ్యులు ఎన్నికల్లో పూర్తిగా అన్యాయం చేసే విధంగా రిజర్వేషన్లు ఇచ్చా రని ఇది ముమ్మాటి కి కుటేనని వెంటనే రిజర్వేషన్లపై సమీక్ష చేసి న్యాయం చేయాలన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని పాలకవీడు మండల రిజర్వేషన్లు మరొకసారి పునః పరిశీలన చేయాలని కోరారు. బిఆర్ఎస్ నియోజకవర్గ నాయ కులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ బీసీలు చేస్తున్న ధర్మ పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తప్ప నిసరిగా ఈ విషయంలో విజ యం సాధిస్తామని హామీ వ్యక్తం చేశారు. పాలకీడు మండ లం లో వ్యాప్తంగా బీసీ కి రిజర్వేషన్ ద్వారా ఒక్క సర్పంచ్ స్థానం కేటాయించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్య క్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య, చిలకరాజు శ్రీను, కొమ్మరాజు వెంకట్ బీసీ జేఏసీ నాయకులు అవిరేండ్ల నాగేంద్ర బాబు, బీఎస్పీ నాయకు లు కొండ మీది నరసింహారావు అమరారా పు వెంకటేశ్వర్లు,కొండా నాయక్ నరసింహ, పేరూరి నాగ య్య సోమగాని కృష్ణ తదితరు లు పాల్గొన్నారు

## జాన్ పహాడ్ లో ఇందిరమ్మ చీరల పంపిణీ

పాలకవీడు, నవంబర్, 25, ప్రభాతవార్త

పాలకవీడు మండలంలోని జాన్ పహాడ్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన చీరల పంపిణీకార్యక్రమం సందర్భంగా మహిళా పొదుపు సంఘాలకు అర్హులైన వారందరికీ ఇందిరమ్మ చీరలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో వివోలు ఉమా కవిత పేరూరి నాగయ్య అంబటి శేషు మల్లేష్ ఉమా మహిళా కాంగ్రెస్ జ్యోతి అంగన్వాడీ టీచర్ వసుంధర వివిధ సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## జిల్లా బిజెపి కమిటీలో నియమితులైన వారికి సన్మానం



నేరేడుచర్ల నవంబర్ 25 ప్రభాతవార్త

సూర్యాపేట జిల్లా బిజెపి కమిటీ లో ఇటీవల నూతనంగా నియమితులైన వారికి మంగళవారం నేరేడుచర్ల లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల పట్టణ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు,జిల్లా కమిటీ లో జిల్లా కోశాధికారి తాళ్ల నరేందర్ రెడ్డి, ఐటీ సెల్ ఇంచార్జి గా చిలకరాజు కరుణాకర్ లు నియమితులు కాగా శాలువాలతో ఘనంగా సన్మానించారు,ఈకార్యక్రమం పట్టణ మండల అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి చింతకుంట్ల రాజేష్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి,ప్రధాన కార్యదర్శులు ఏమిరెడ్డిశంకర్ రెడ్డి, కాలంనాగయ్య, ఉపాధ్యక్షులు గంధంశావయ్య ,ఉరిమల్లరామారి, బైరెడ్డిశ్రీని వాస్ రెడ్డిఅంబటిలెనిన్, రూపానిఉదయ్, దేవిరెడ్డినాగిరెడ్డి, కాల్వసైదులు, మెట్టుమధుసూదన్ రెడ్డి,శ్రీను,ప్రశాంత్,నర్సి రెడ్డి పాల్గొన్నారు

## నేడు మేళ్ళచెరువుకు ముగ్గురు మంత్రులు రాక

మేళ్ళచెరువునవంబర్ 25ప్రభాతవా ర్త

స్థానిక శ్రీ ఇష్టకామేశ్వరిసమేత శ్రీ స్వయంభుశంభులింగేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణములో బుధవారం 40 లక్షల నిధులతో నిర్మించే అయిదు అంతస్తుల ఉత్తర రాజగోపురం శంఖుస్థాపన, భూమిపూజ కార్యక్రమాలలో పాల్గొనేందుకు ముగ్గురు మంత్రులు వస్తున్నట్లుగా ఆలయ కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డి మంగళవారం తెలిపారు. భారీనీటిపారుదల, పౌరసరఫరాల శాఖామంత్రి నలమాద ఉత్తమ్కుమార్రెడ్డి, దేవాదాయశాఖామంత్రి కొండా సురేఖ, వికలాంగుల సంక్షేమశాఖామంత్రి అడూరు లక్ష్మణ్కుమార్, పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీరారెడ్డి, కోదాడ శాసనసభ్యురాలు నలమాద పద్మావతి ఉత్తమ్ రెడ్డి చేతులమీదుగా శంఖుస్థాపన, భూమిపూజ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ కార్యక్రమములో జిల్లా కలెక్టర్, దేవాదాయశాఖాధికారులు, స్థపతి పలువురు ముఖ్యులు పాల్గొంటారని వారు తెలిపారు.

## చీరెలు సక్రమంగా అందజేయాలి

మేళ్ళచెరువు నవంబర్25ప్రభాతవా ర్త

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం సంఘ బంధాల ఆధ్వర్యములో చీరెల పంపిణీ కార్యక్రమాలను తహశీల్దార్ నూకల రాజేందర్ రెడ్డి, యం.పి.డి.ఓ. ఖాజాఅజ్గర్అలీ ప్రారంభించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత చీరెలు ప్రతిఒక్క మహిళకు సక్రమంగా అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలన్నారు. ఈ కార్యక్రమములో ఎ.పి.యం. బొల్లెం వంగు సుధాకర్, మాజీ జడ్.పి.టి.సి. శాగంరెడ్డి పద్మాగోవిందరెడ్డి, విజయ్, రత్నకుమారి, మమత, సుజాత, పద్మ, వెంకటరమణ, జ్యోతి తో పాటు పెద్ద సంఖ్యలో మహిళాసంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## లాక్రోస్ రాష్ట్ర జట్టుకు ఎంపికైన పరమేష్



నేరేడుచర్లనవంబరు25 ప్రభాతవార్త

ఒలంపిక్ లో నిర్వహించే లాక్రోస్ ఆటకు రాష్ట్ర జట్టుకు నేరేడుచర్లకు చెందిన,మచ్చ పరమేష్ ఎంపికయ్యాడు. ఇటీవల హైదరాబాద్ లో ని పఠాన్ చెరువు మైత్రి మైదానంలో నిర్వహించిన రాష్ట్ర పోటీలలో నల్గొండ జిల్లా జట్టు మొదటి స్థానం దక్కించుకోగా, సూర్యాపేట జిల్లా జట్టు రెండవ స్థానం కైవసం చేసుకుంది. సూర్యాపేట జిల్లా జట్టు కెప్టెన్ పరమేష్ తెలంగాణ జట్టులోకి ఎంపికయినట్లు తెలంగాణ లాక్రోస్ కోచ్ భానుచందర్ ప్రకటించారు. ఈ సందర్భంగా మచ్చ పరమేష్ మాట్లాడుతూ తాను ఈ ఆటలో కష్టపడి రాణించానని, ప్రస్తుతం జిల్లా జట్టు నుంచి తాను రాష్ట్ర జట్టులో చోటు దక్కించుకున్నట్లు తెలిపాడు. డిసెంబర్ 5 నుంచి 7 వరకు జమ్మూకాశ్మీర్ లో నిర్వహించే జాతీయ పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. మచ్చ పరమేష్ జట్టుకు ఎంపిక కావడం పట్ల తోటి జట్టు సభ్యులు, తల్లిదండ్రులు రాంబాబు, స్వరాజ్యం, పట్టణ ప్రముఖులు అభినందించారు




## పెంచికల్ దిన్న పాఠశాలకు దాతల చేయూత

నేరేడుచర్ల నవంబర్ 25 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు దాతలు అవసరమైన వివిధ రకాల వస్తువులు అందించి వితరణ చూపారు2005 2006 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థుల బృందం 20000 రూపాయల విలువగల రెండు ఇనుప బీరువాలను,పెంచికల్ దిన్నె గ్రామానికి చెందిన హైదరాబాదులో స్థిరపడిన రిటైర్డ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిరికొండ కృష్ణ ఆయన తల్లిదండ్రులైన సిరికొండ వెంకటలక్ష్మి, తిరుపతయ్య జ్ఞాపకార్థం పదివేల రూపాయలవిలువగల వాటర్ ప్లాంట్ విరాళంగా అందజేశారు, దాతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లెపంగు నాగరాజు, షేక్ గౌస్, ఉప్పెల్లి రాజశేఖర్, సిరికొండ కృష్ణ, గ్రామ పెద్దలు వల్లంశెట్ల లచ్చయ్య, ధూపాటి శ్రావణ సంధ్య, నర్సింగ్ స్వాతి, ఉపాధ్యాయులు టి రాఘవరెడ్డి, ఎల్ గోపయ్య, కె ఆర్ శ్యామసుందర్రావు, ఎస్ అనిల్ కుమార్,కె సైదులు, బి లింగయ్య, ఎం శ్రీనివాసరెడ్డి, బోధ నేతర సిబ్బంది నవీన్ కుమార్, బాబా పాల్గొన్నారు.

## వైభవంగా హనుమాచాలీసా పారాయణములు

మేళ్ళచెర్వు నవంబర్ 25 ప్రభాత వా ర్త



స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమాచాలీసా పారాయణములు తమలపాకులతో అర్చనలు, అభిషేకములు, మంగళహారతులు, గోమాతకు పూజలు, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, అన్నప్రసాద వితరణ అనేక ఆరాధనలు, విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో చైర్మన్: శెట్టి రాజకుమార్, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులుతో పాటు ధర్మకర్తలు అధిక సంఖ్యలు భక్తులు పాల్గొన్నారు.

## సర్పంచ్ రిజర్వేషన్ల ఖరారు

మేళ్ళచెరువు నవంబర్25ప్రభాతవార్త:

మండలంలోని 16 గ్రామపంచాయితీల సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు అయ్యాయని మంగళవారం అధికారులు తెలిపినారు. (1) మేళ్ళచెరువు, జనరల్ మహిళ, (2) వెంకటరామాపురం, జనరల్ (3) యర్రగట్టు తండ, జనరల్ (4) వేపలమాధారం, యస్.సి. జనరల్, (5) వెల్లటూరు, బి.సి. మహిళ (6) హేమ్లాతండ, యస్.టి. మహిళ, (7) జగ్గుతండ, యస్.టి. మహిళ, (8) కప్పలకుంటతండ, జనరల్ (9) దుబ్బతండ, యస్.టి. జనరల్ (10) కందిబండ, జనరల్ మహిళ (11) నల్లబండగూడెం, బి.సి. జనరల్ (12) మంగళికుంటతండ, జనరల్ మహిళ (13) రేవూరు, బి.సి. జనరల్, (14) రామాపురం, యస్.సి. మహిళ (15) యతిరాజాపురం తండ, జనరల్ (16) రామాంజనేయతండ, యస్.టి. జనరల్.

## మేళ్ళచెర్వులో 7440 చీరేలు పంపిణి

చెరువునవంబర్,25ప్రభాతవార్త:

స్థానిక మండల సంఘ బంధ కార్యాలయములో మంగళవారం జరిగిన సమావేశములో ఎ.పి.యం. సుధాకర్ మాట్లాడుతూ మండలంలోని 23 సంఘ బంధాల ద్వారా 707 మహిళా సంఘాలలో గల సంఘ సభ్యులకు 7440 చీరేలు పంపిణీ చేస్తామని తెలిపారు. మండలంలో సంఘాలలో లేని మహిళలు 6650 మంది ఉన్నారని వారికి రేషన్ దుకాణముల ద్వారా సాధ్యమైనంత త్వరలో చీరేలు అందించే కార్యక్రమము నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశములో అన్ని గ్రామాల సంఘ బంధాల బాధ్యులు అధిక సంఖ్యలో సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# వడ్డీ లేని రుణాలతో మహిళా సంఘాలు ఆర్థిక బలోపేతం.ఎమ్మెల్యే

**ఆలేరు, నవంబర్ 25, ప్రభాతవా ర్త**

వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి దోహదం చేస్తున్నాయని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తెలిపారు. ఆలేరు నియోజకవర్గ మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల మంజూరు చెక్కుల పంపిణీ కార్యక్రమం, మంగళవారం ఆలేరు పట్టణంలోని వైఎస్ఎన్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి డీ ఆర్ డీ ఓ నాగిరెడ్డి అధ్యక్షత , తెలంగాణ రాష్ట్ర మహిళా కోఆపరేటివ్ చైర్మన్ బాంద్రు శోభారాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అయిలయ్య మాట్లాడుతూ.గత ప్రభుత్వంలో మహిళా సంఘాలు నిర్వీర్యం అయ్యాయి. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట



వేస్తోంది.జిల్లా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు మంజూరైన వివరాలను యాదాద్రి భువనగిరి జిల్లాకు మొత్తం 18 కోట్లు మంజూరవగా, ఎనిమిది మండలాల్లో 7.30 కోట్ల రుణాలు సాధించడం మహిళా ఐక్యతకు నిదర్శనం అని తెలిపారు. చైర్మన్ బాంద్రు శోభారాణి మాట్లాడుతూ.మహిళా సంఘాల అభివృద్ధి కోసం సోలార్ ప్రాజెక్టులను ఆలేరు ప్రాంతంలో ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు.మహిళల ఆర్థిక స్వయం సమృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆమె వివరించారు. తద్వారామహిళలు తమ కుటుంబాలను బలోపేతం చేసుకునే అవకాశాలు పెరుగుతున్నాయి అని పేర్కొన్నారు.పెట్రోల్ బంక్ కేటాయింపు డిమాండ్ ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులు రేణుక, పల్లవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళ అధ్యక్షులు నీలం పద్మ, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వరరాజు, పట్టణ అధ్యక్షులు ఎంఎ ఏజాజ్, ఏ పి ఎం సత్యనారాయణ, ముదిగొండ శ్రీకాంత్, మల్లెల శ్రీకాంత్, సుంకరి విక్రమ్, కర్రే అజయ్, తుంగ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు చేయాలి

**యాదగిరిగుట్ట, నవంబర్ 25,ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట మండలం బహుపేట గ్రామంలో కొత్త పంట ప్రయోగం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ ప్రయోగాన్ని ఎ డి ఎ శాంతి నిర్మల పర్యవేక్షించారు, అలాగే ఎమ్ఏఓ సుధా రాణి, ఎంపి ఎస్ ఓ సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ప్రయోగ ఫలితంగా 21 క్వింటాళ్ల పంట దిగుబడి సాధించబడిందని ఇది రైతులకు అధిక ఫలితాన్ని, పంటల ఉత్పాదకతలో గణనీయమైన పెరుగుదలను సూచిస్తుంది అని వారు అన్నారు.ఈ ప్రయోగం ప్రధాన ఉద్దేశ్యం ఏమిటంటే. కొత్త పంట రకాల సమర్థతను, దిగుబడిని పరీక్షించడం. శాస్త్రీయ పద్ధతులు,



తాజా సాంకేతికతలను పరిచయం చేయడం. పాడి మిగులు దహనం చేయరాదని, రైతులకు దహనం వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడం, పొగమంచు సమస్యలు తీవ్రం కావడం, అగ్ని ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉందని వివరించారు. పాడి మిగులు దహనం చేయడం వల్ల నేల సారంపై కలిగే ప్రభావాలను వివరించారు. నేలలో ఉండే సూక్ష్మజీవులు నశించడం, నేల నిర్మాణం దెబ్బతినడం, పోషకాలు తగ్గిపోవడం వంటి ప్రతికూల ఫలితాలను ఉదాహరణలతో వివరించారు.పర్యావరణానికి అనుకూలమైన ప్రత్యామ్నాయ పద్ధతులపై రైతులకు సూచనలు చేశారు.మల్చింగ్ ద్వారా మిగులు నేలలో కలిసిపోయి నేల తేమ నిల్వ ఉండటం, కలుపు నియంత్రణ సాధ్యమవుతుందని అన్నారు.ఇన్ సిటూ డికంపోజిషన్ ద్వారా పాడి మిగులు సహజంగానే కుళ్లి సేంద్రీయ ఎరువుల్గా మార్చడానికి ఉపయోగపడుతుందని వివరించారు. రైతులు ఈ సూచనలను స్వాగతించి, పాడి మిగులు దహనం చేయకుండా ప్రత్యామ్నాయ పద్ధతులను పాటించడానికి రైతులు అంగీకరించారు.

# స్థానిక ఎన్నికలలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం..

**ఆలేరు, నవంబర్ 25,ప్రభాతవా ర్త**

స్థానిక ఎన్నికలలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. ఆలేరు మండల పరిషత్ లోని కార్యాలయం లో మంగళవారం జరిగిన స్థానిక సంస్థల స్టేజ్ వన్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియలో రిటర్నింగ్ అధికారులు నోటిఫికేషన్ ఇవ్వడం మొదలుకొని నామినేషన్ పత్రాలను స్వీకరించడం, వాటి జాబితాను ప్రచురించడం, పరిశీలన చేపట్టడం, స్క్రూటిని చేయడం నుండి ఓటర్ల తుది జాబితా ప్రచురించే వరకు స్టేజి వన్ అధికారుల పాత్ర చాలా ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమాల్లో పారదర్శకంగా ఉండి తగు జాగ్రత్తలతో వారి విధులను నిర్వహించాలని కోరారు. ఆలేరు



మండలంలోని నాలుగు క్రాస్టర్లకు సంబంధించి నలుగురు స్టేజ్ వన్ అధికారులు, నలుగురు అసిస్టెంట్ స్టేజ్ అధికారులు నియమింపబడ్డారని, కొలనుపాక, శారాజుపేట, కొల్లూరు,గుండ్లగూడెంలలో రిటర్నింగ్ అధికారులు ఆయా గ్రామాలకు సంబంధించి విధులు నిర్వహిస్తారని అన్నారు. నోటిఫికేషన్ నాటి నుండి మూడు రోజులు నామినేశ్వన్లను స్వీకరించాలని, నాలుగవ రోజు ఆ నామినేషన్ల పరిశీలన చేయాలని, ఆరోజు ప్రభుత్వ సెలవు ఉన్నప్పటికీ నాలుగో రోజు సాయంత్రం ఐదు గంటల వరకు పరిశీలించాలని అన్నారు. ఏడవ రోజు మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్ ఉపసంహరించుకోవడానికి అవకాశం ఉంటుందని, అనంతరం అదే రోజు సాయంత్రం పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా వెలువరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, ఎన్నికల శిక్షణాధికారులు దూడల వెంకటేష్, ఎం తిరుపతిరెడ్డి, ఆర్ ఓ లు వెంకటయ్య, ఆకుల వేణుగోపాల్, దాసరి మంజుల, కే రమాదేవి, శ్రీనివాస్, ఏ ఆర్ ఓ లు చంద్రశేఖర్, కాజా అలీ, శ్రీధర్, కాంతారావు, నాగేశ్వరరావు మరియు మండల లోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఖాళీగా ఉన్న సూపరింటెండెంట్ పోస్టును వెంటనే భర్తీ చేయాలి

**యాదగిరిగుట్ట, నవంబర్ 25,ప్రభాతవార్త:**

యాదగిరిగుట్ట దేవస్థానంలో సూపరింటెండెంట్ పోస్టును అర్హులైన ఎస్సీ ఉద్యోగులకు వెంటనే భర్తీ చేయాలని కోరుతూ ఎమ్మార్పిఎస్ నాయకులు మంగళవారం దేవస్థాన అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పిఎస్ జాతీయ నాయకుడు మంద శంకర్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీలకు కేటాయించిన సూపరింటెండెంట్ పోస్టు ఐదు నెలల క్రితం ఖాళీ అయినా కూడా నేటికీ అర్హులైన వారిని నియమించలేదని, ఓసి, బిసి సూపరింటెండెంట్ పోస్టులను ఖాళీ అయిన వెంటనే భర్తీ చేశారని విమర్శించారు. ఇదే విషయమై గతంలో ఎన్నోసార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేదని మండిపడ్డారు. దేవస్థానంలో అర్హత కలిగిన ఎస్సీలకు పదోన్నతి విషయంలో కాలయాపన చేయడం కూడా కుల వివక్ష చూపడమేనని, కావున ఇప్పటికైనా అర్హత కలిగిన ఎస్సీలను గుర్తించి పదోన్నతి కల్పించాలని, అదేవిధంగా కులవివక్ష చూపిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇకపై ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఎమ్మార్పిస్ జాతీయ నాయకులు మంద శంకర్, జిల్లా కార్యదర్శి బూడిద జానీ, మండల అధ్యక్షులు ఆకారపు లక్ష్మి నారాయణ, పట్టణ అధ్యక్షులు బూడిద సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

### సాగర్ కాలవలో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

**ఏన్కూరు,నవంబర్ 25, ప్రభాతవార్త:**

నాగార్జున సాగర్ కాలవలో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఏన్కూరు ఎ స్ఐ నార బోయిన సంధ్య తెలిపారు.ఎస్ఐ సంధ్య తెలిపిన వివరాలు ప్రకారం ఇలా ఉన్నాయి.మండల పరిధిలోని తిమ్మారావుపేట గ్రామానికి చెందిన వ్యక్తి బత్తుల దు ర్గాప్రసాద్(28) సంవత్స రాలు గ్రామ సమీపంలో ఉన్న నాగార్జున సాగర్ కాలువలో పడి గల్లంతయ్యాడు.తన అన్నయ్య బత్తుల యల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎ స్ఐ సంధ్య కేసు నమోదు చేశారు.దుర్గాప్రసాద్ ను గాలించేందుకు పోలీస్ సిబ్బం ది.




### సిబ్బంది సమయపాలన పాటించాలి:

**ఆలేరు, నవంబర్ 25, ప్రభాతవా ర్త**



ప్రజలకు మెరుగైన సేవలు అందించాలంటే అధికారులు, సిబ్బంది సమయపాలన తప్పనిసరి అని యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) భాస్కర్ రావు పేర్కొన్నారు. మంగళవారం ఆలేరు మండలం ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సిబ్బందికి సంబంధించిన హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి, విధుల్లో నిర్లక్ష్యం చేయరాదని సూచించారు.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.అన్ని శాఖల సిబ్బంది నిర్దిష్ట సమయాలకు కార్యాలయాలకు హాజరై, ప్రజలకు సమయానుకూల సేవలు అందించడం బాధ్యత.ఆలస్యంగా హాజరు అవుతున్న ఉద్యోగులపై తగిన చర్యలు తీసుకుంటామని భాస్కర్ రావు హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్,సంపత్ తదితరులు పాల్గొన్నారు

### నిత్యవసర సరుకుల పంపిణీ



**మోటకొండూర్, నవంబర్ 25, ప్రభాతవార్త:**

మోటకొండూర్ మండల కేంద్రంలోని ఒంటరి మహిళలకు, వృద్ధులకు నిత్యావసర సరుకులను ఎస్సై అశోక్ మంగళవారం ఏ సి పి శ్రీనివాస్ నాయుడు, సీ ఐ శంకర్ గౌడ్ ల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై అశోక్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సహాయం చేయడానికి ఎల్లప్పుడూ పోలీసులు అండగా ఉంటామని ఆయన తెలిపారు. ప్రతి నెల పది నుంచి పదిహేను మంది కి మండలంలోని ఒకటి లేదా రెండు గ్రామాల లోని మహిళలకు నిత్యావసర సరుకులను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. గతంలో కూడా జిల్లాలో పనిచేసినప్పుడు ఒంటరి మహిళలకు, వృద్ధులకు తన వంతుసహకారంగా నిత్యావసర సరుకులను అందజేసినట్లు ఎస్సై తెలిపారు. అనంతరం ఏ సి పి శ్రీనివాస్ నాయుడు, సీ ఐ శంకర్ గౌడ్ లు ఒంటరి మహిళలను,వృద్ధుల కు పెన్షన్ లు వస్తున్నాయా వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు ఎస్ఐ అశోక్ ను అభినందించారు . కార్యక్రమంలో భాస్కరుని రఘునా థరాజు స్వామి, బచ్చు శ్రీశైలం స్వామి, ఎగ్గిడి కృష్ణ స్వామి, జీవీలికపల్లి రాములు స్వామి , మధు స్వామి, బోట్ల శంకర్,బాల్ధ లింగం, గ్రామపం చాయతీ సెక్రటరీ బుగ్గ సంతోష్ కుమార్, శ్రీశైలం, ఒంటరి మహిళలు వృద్ధులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

### జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన కల్లూరి బృందం

**రాజాపేట, నవంబర్ 25, ప్రభాతవార్త :**



మండల సీనియర్ జర్నలిస్టు ఎక్కలదేవి వెంకటేశం తల్లి సిద్దమ్మ మంగళవారం మృతి చెందారు. బిఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి రామచంద్ర రెడ్డి మృతదేహం పై ప్రూ ల వ ూ ల వే సి నివాళులు అర్పించారు. విలేఖరి వెంకటేష్, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కల్లూరి తో పాటు రేణికుంట మాజీ సర్పంచి బోల్ల కొండల్ రెడ్డి, రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, పట్టణ అధ్యక్షులు బెడిద వీరేశం, జలసాధన సమితి కన్వీనర్ ఎర్రగోకుల జస్వంత్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, బూర్గు నర్సి రెడ్డి, తదితరులున్నారు.

# అన్ని రంగాల్లో తెలంగాణను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**నాగారం నవంబర్ 25 ప్రభాతవార్త.**

అన్ని రంగాలలో తెలంగాణను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్షణం అని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామె ల్ అన్నారు మంగళవారం మండల పరిధిలోని పస్తాల గ్రామం స్టేజి వద్ద నుండి గ్రామం ఊరిలోకి వెళ్లే దారిని బీటీ రోడ్డుగా మార్చడానికి శంకుస్థాపన చేసే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎస్ డి ఎఫ్ నిధుల నుండి కోటి రూపాయలతో బీటీ రోడ్డును వేస్తున్నట్లు తెలిపారు గ్రామాలను అభివృద్ధి చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష ్యంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు ప్రజలందరూ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను గుర్తించి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున నిలబడే అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు అనంతరం శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎల్సోజ్ చామంతి నరేష్ మండల పార్టీ అధ్యక్షుడు



తో డుసు లింగయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపాటి సైదులు వడ్లకొండ వీరస్వామి వడ్లకొండ వెంకన్న కడారి వీరస్వామి బండగో ర్ల నరేష్ బొజ్జ ఎల్లయ్య పంచాయతి రాజ్ డి ఈ బాబురావు పంచాయతీరాజ్ ఏఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సేకరణ పై ప్రజాభిప్రాయం



**మోతె నవంబర్ 25 ప్రభాత వార్త.**

.మోతె లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించి భూసేకరణలో భాగంగా రైతుల అభిప్రాయాలు, అభ్యంతరాలు తెలుసుకునేందుకు అన్నారి గూడెం గ్రామంలో మంగళవారం తహసిల్దార్ వెంకన్న ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభ లో సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవ రావు పాల్గొని రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అభ్యంతరాలను స్వీకరించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పుష్ప, రెవెన్యూ ఇన్స్పెక్టర్, జిపిఓ, పంచాయతీ సెక్రటరీ పాల్గొన్నారు.

## క్రీడలపై మక్కువ పెంచుకోవాలి

**సూర్యాపేట టౌన్, నవంబర్ 25, ప్రభాతవార్త**



:చదువుతోపాటు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని సూర్యాపేట జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు చక్రహరి నాగరాజ్ అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉమ్మడి నల్గొండ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు గందూరి ప్రకాష్ ఆదేశానుసారం తెలంగాణ జూనియర్ అంతర్ జిల్లాల 8 వ రాష్ట్రస్థాయి వాలీబాల్ బాలబాలికల సెలక్షన్స్ జరిగాయి. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. క్రీడాకారులు క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇలాంటి పోటీలను క్రీడాకారులు వేదికగా చేసుకొని అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశానికి పేరు తీసుకురావాలన్నారు. క్రీడకారులను ప్రోత్సహించేందుకు ఇలాంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేశ్వర్లు, సీతారాం రెడ్డి, సందీప్, ఎల్గూరి రామ్మూర్తి, రవి, ప్రవీణ్, ఉపేందర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, వీరస్వామి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే ఉపేక్షించి ప్రసక్తే లేదు

**భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఉద్యోగి ఎన్నికల విధుల పట్ల అలసత్వం వహించరాదని, అలసత్వం వహించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. ఎన్నికల శిక్షణా కార్యక్రమమునకు ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు తప్పనిసరిగా శిక్షణ తరగతులకు హాజరు కావాలని, హాజరు కాని వారిపై చర్యలు తప్పవని అన్నారు. ఎలక్షన్ విధుల ఎవ్వరికి మినహాయింపులు ఉండవని, ఎలక్షన్ విధుల నుండి మినహాయింపుల కోసం సంప్రదింపులు జరిపిన, ఒత్తిడి చేసినా అట్టి వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని, సిబ్బంది అందరు ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.

## మహిళలు సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలి



**భువనగిరి రూరల్ నవంబర్ 25 ప్రభాతవార్త:**

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మహిళలపై హింస వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా అంగన్వాడి ఉపాధ్యాయులు, సఖి కేంద్రం సభ్యులు, బాల సంరక్షణ సిబ్బంది, మహిళలకు లైంగిక వేధింపుల చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి వి మాధవిలత మాట్లాడుతూ విజ్ఞాన నాగరిక సమాజంలో మహిళలు ఎన్నో హింసలు ఎదుర్కొంటున్నారని అవి పనిచేసే చోట లైంగిక వేధింపులు, గృహహింస, వరకట్నం, స్త్రీలపై వివక్షత, బాలికలపై వేదింపులు, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా ద్వారా వేదింపులు, బాల్య వివాహాలు, మహిళలపై అకృత్యాలు చేసినట్లయితే వాటికి సంబంధించిన చట్టాలు, ఆ చట్టాల పరిధిలో నేరాలు, శిక్షలు అంశాలపై పి పి టి ద్వారా విశదీకరించారు. మహిళలు సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి నరసింహా రావు, సి డి పి ఒ శైలజ, సహాయ న్యాయవాది సాయి శ్రీనివాస్, సార్ప్ ఎన్. జి. ఒ డా. ప్రమీల, సఖి కేంద్రం సెంట్రల్ అడ్మిన్ విన్ని తదితరులు పాల్గొన్నారు.

## రెండు బైక్ లు ఢీ కొని వ్యక్తి మృతి



**మిర్యాలగూడ, నవంబర్ 25 ప్రభాతవార్త**

రెండు బైక్ లు ఢీ కొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం మిర్యాలగూడ మండలం అవంతి పురం గ్రామ పరిధిలో జరిగింది. మిర్యాలగూడ గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం.... నేరేడుచర్లకు చెందిన ఎలక్ట్రీషియన్ గొర్ల నాగేశ్వరరావు(55) వైర్ కొనేందుకు బైక్ పై మిర్యాలగూడకు వస్తున్నాడు. మార్కెట్ యార్డ్ దాటిన తర్వాత అవంతిపురం గ్రామ ప్రధాన వీధి నుంచి పల్సర్ బైక్ తో వచ్చిన వ్యక్తి నాగేశ్వరావు బైక్ ని బలంగా ఢీ కొట్టాడు. దీంతో తీవ్రగాయాలైన నాగేశ్వరావుని మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తుండగా మృతి చెందాడు. మృతుని కుమారుడు అభిరాం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# సూర్యాపేట వార్త



## పర్సాయపల్లి పీపీసీలో వరి కొనుగోలు పరిశీలన



**జాజిరెడ్డిగూడెం నవంబర్25 (ప్రభాత వార్త)**

జాజిరెడ్డిగూడెం మండలం పర్సాయపల్లి పీపీసీ-ఐకెపీ కేంద్రాన్ని తహసీల్దార్ శ్రీకాంత్ సందర్శించారు. ఇప్పటి వరకు కేంద్రంలో గణనీయమైన వరి కొనుగోలు జరగగా, ఇంకా 10 వరి కుప్పులు కొనుగోలు కోసం పెండింగ్‌లో ఉన్నట్లు ఆయన తెలిపారు. సందర్శన సందర్భంగా సిబ్బంది కొనుగోలు ప్రక్రియ, నిల్వ ఏర్పాట్లు, రవాణా సౌకర్యాల గురించి తహసీల్దార్ శ్రీకాంత్‌కి వివరాలు అందించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు పనులు వేగంగా కొనసాగించాలని ఆయన సూచించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**.నూతనకల్.. నవంబర్ 25 ప్రభాతవార్త**

..తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆదేశానుసారం మండల కేంద్రంలో మంగళవారం పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి లు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన16 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు, 6 లక్షల 2 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు, డిసిసి కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్, మండల సేవాదళ్ అధ్యక్షులు నెల్లుట్ల మహేష్, నాయకులు మేడిపల్లి అశోక్, మూడ్ మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పథకాలు ఉంటే కుటుంబం సురక్షితం

**జాజిరెడ్డిగూడెం నవంబర్25 (ప్రభాత వార్త)**



అర్వపల్లిలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్ పరిహార చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఉలవాడ గ్రామానికి చెందిన దండుగుల వెంకన్న వెయ్యి రూపాయలు చెల్లించి ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ పాలసీలో చేరారు. గత సంవత్సరం కరెంట్ షాక్‌తో ఆయన మృతి చెందగా, ఇన్సూరెన్స్ కింద 20 లక్షలు మంజూరు అయ్యాయి. ఈరోజు అర్వపల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రమణాచారి మృతుడి భార్య పద్మకు పరిహార చెక్కును అందజేశారు. ఇలాంటి బీమా పథకాలు, పెన్షన్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో క్యాషియర్ వంశీకృష్ణ, సిబ్బంది గిరిబాబు, ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన గుండె ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపోరాటాలలో భూపాల్ రెడ్డి సేవలు మరువలేనివి

**చౌటుప్పల్, నవంబర్ 25 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మాజీ సర్పంచ్, సిపిఎం మాజీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతల భూపాల్ రెడ్డి మరణం కమ్యూనిస్ట్ ఉద్యమానికి, ప్రజా పోరాటాలకు తీరని లోటని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. చౌటుప్పల్ లో చింతల భూపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను మంగళవారం ఆయన కలిసి పరామర్శించారు, ఈ సందర్భంగా చింతల భూపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ సత్యం మాట్లాడుతూ చౌటుప్పల్ ప్రాంతంలో ఓ గొప్ప వామపక్ష నాయకుడిని కోల్పోవడం బాధాకరమని, భూపాల్ రెడ్డి పోరాటం ఎంతోమందికి ఈ ప్రాంతంలో స్ఫూర్తినిచ్చిందని, రైతాంగానికి పిలాయిపల్లి కాల్వ ద్వారా సాగునీరు కోసం అనేక దఫాలుగా ఉద్యమాన్ని నిర్వహించి సాగునీరు సాధించడంలో భూపాల్ రెడ్డి క్రియాశీలకమైన పాత్ర వహించారన్నారు. చౌటుప్పల్ ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపడంలో ముందుచూపుతో వ్యవహరించే వారని, చౌటుప్పల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా చౌటుప్పల్ పట్టణ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. సిపిఎం పార్టీలో అంచలంచెలుగా చౌటుప్పల్ ప్రాంతంలో



అగ్రశ్రేణి నాయకుడు ఎదగడం జరిగిందని, ఆయన అడుగుజాడల్లో అనేక మంది యువత పార్టీలోకి వచ్చారని, భూపాల్ రెడ్డి ఆశయ సాధన కోసం వామపక్షలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుర్గు కృష్ణారెడ్డి, పగిళ్ల మోహన్ రెడ్డి, బండారు నరసింహ, ఎండి పాషా, గోశిక కరుణాకర్, కొండూరు వెంకటేష్, దండ అరుణ్ కుమార్, ఉడుత రామలింగం, రొండి నరసింహ, టంగుటూరు రాములు, బద్దుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు, మందులు పంపిణీ

**చౌటుప్పల్, నవంబర్ 25 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం గ్రామ ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులకు మంగళవారం స్థానిక దివిస్ లాబరేటరీస్ యాజమాన్యం ఆధ్వర్యంలో డాక్టర్ సికీలంమెట్ల జయంత్ కుమార్, డాక్టర్ శివ ల ఆధ్వర్యంలో ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి జలంధర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం దివిస్ లాబరేటరీస్ యాజమాన్యం చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ఈ



కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు దుర్గయ్య, యాదయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మాధవి, దివిస్ ప్రతినిధులు ఎస్ సాయి కృష్ణ, జి వెంకటేశ్వర్లు, గోపి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం



**చౌటుప్పల్ నవంబర్ 25 ప్రభాతవార**

చౌటుప్పల్ పట్టణంలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో మంగళవారం అయ్యప్ప మాలాధారణ వేసుకున్న అయ్యప్ప భక్తులకు మొగుదాల సాహితరమేష్ గౌడ్ దంపతుల కూతురు మొగుదాల హర్షిణి, తేజశ్రీ జన్మదినోత్సవం సందర్భంగా అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప దీక్ష తీసుకున్న భక్తులకు అన్నప్రసాద వితరణ చేయడం మా కుటుంబ సభ్యుల అదృష్టం, కలియుగ ప్రత్యక్ష దైవం హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామని నమ్ముకుంటే కోరిన కోరికలు నెరవేరుస్తాడు, నిత్యం ప్రతి ఒక్కరు అయ్యప్ప నామస్మరణ చేయాలి కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురు స్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బోబ్బిళ్ళ మురళి గురుస్వామి, గురు స్వాములు చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి కంచరకుంట్ల వెంకటరెడ్డి ఉప్పు ఆంజనేయులు, పెద్దగోని రమేష్ గౌడ్, సుక్క సుదర్శన్, మలిగె శ్రీను, తిరందాస్ జగన్నాథం, పాశం కృష్ణ, బోరేం శ్రవణ్ కుమార్ రెడ్డి, అమృతం అశోక్, మంద విజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వలిగొండ రోడ్డు లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో అయ్యప్ప స్వాములకు నిత్య అన్న సంతర్పణ కార్యక్రమం 16వ రోజు సిద్ధి వినాయక ట్రేడర్స్ జంగిలి మహేష్ ముదిరాజ్ మానస. దంపతుల కుమారుడు బాబు మిహిరాన్ పుట్టినరోజు సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్న సంతర్పణ నిర్వాహకులు తోర్పునూరి నర్సింహ గౌడ్, సన్నిధానం గురుస్వామి చెరుకు అశోక్ గౌడ్, కళ్ళెం నాగరాజు గౌడ్, వరగంటి వెంకటేష్ గౌడ్, మారగోని గణేష్ గౌడ్, దాసరి మురళిస్వామి, చెవగోని గణేష్, మార్గం శేఖర్, బందారాపు శివగౌడ్, ఉష్కాగుల శ్రీశైలం, తోర్పునూరి సాయి, సాయిలుగౌడ్, ఆలయం ప్రధాన అర్చకులు పగిడోజు సంతోష్ కుమార్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

## నూతన అంగన్‌వాడీ భవనం ప్రారంభం

**అడ్డగూడూరు, నవంబర్ 25 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని ధర్మారం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ రూ.10లక్షలు సీడీపీ రూ.2లక్షల నిధులతో నిర్మించిన నూతన అంగన్‌వాడీ భవనాన్ని ఎమ్మెల్యే మందుల సామేలు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు, చిన్నారులకు పౌష్టికాహారము అందిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలు ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తోందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్ విద్యాసాగర్, తహసీల్దార్ శేషగిరిరావు, సూపర్వైజర్ మధురైమ్మ, జ్యోతి, అంగన్వాడి టీచర్ రుతమ్మ, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, నాయకులు వల్లంబట్ల రవీందర్,బొమ్మగాని లక్ష్మయ్య గంగరాజు, పూర్ణ, జానీ, రమేష్, లక్ష్మణచారి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వసతి గృహాల విద్యార్థులకు స్వెటర్ లు, బ్లాంకెట్స్ పంపిణీ



**భువనగిరి రూరల్ నవంబర్ 25 ప్రభాతవార్త:**

202526 విద్యాసంవత్సరానికి గానూ జిల్లా లోని యస్.సి. ప్రభుత్వ వసతి గృహములకు సంబందించిన విద్యార్థినీ విద్యార్థులకు మంగళవారం జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా స్వెటర్స్,బ్లాంకెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తుపై దృష్టి పెట్టాలని,ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని బాగా చదివి ఉన్నత స్థానానికి చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు,(స్థానిక సంస్థలు), జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి పి సాహితి , ఎ.యస్.డబ్లూ.ఓ, హెచ్.డబ్లూ.ఓ. లు పాల్గొన్నారు.

# చౌటుప్పల్



## చిమిర్యాలలో ఇందిరమ్మ చీరల పంపిణీ



**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 25 ప్రభాతవా**

సంసనాపురం మండలంలోనిచిమిర్యాల గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద మహిళలకు ప్రభుత్వం అందించిన నాణ్యమైన చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దోనూరి జైపాల్ రెడ్డి, వి.ఓ.ఏ లలిత గారి ఆధ్వర్యంలో గ్రామంలోని ఆడపిల్లలకు చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘబంధం అధ్యక్షురాలు సుర్వి అనిత,వి.ఓ.ఏ లలిత,మోగుదాల నరేష్, సుర్వి నరేష్, సుర్వి ముత్యాలు,బత్తుల బాలయ్య, ఎర్రుల నర్సింహ మరియు గ్రామ ప్రజలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.గ్రామాభివృద్ధికి, మహిళా శక్తివంతానికి దోహదపడే ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## పెళ్ళిల పేరుతో మోసం చేసిన నిత్య పెళ్లికొడుకు అరెస్ట్

**భువనగిరి రూరల్ నవంబర్ 25 ప్రభాతవార్త:**

వ్యాపారాలు,పెళ్లీల పేరుతో మహిళల దగ్గర డబ్బు, ఆభరణాలను తీసుకొని మోసం చేసి పారిపోయిన నిత్య పెళ్లి కొడుకుని పట్టణ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారంఫిర్యాదురాలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని కడప జిల్లా కి చెందిన సోమవరపు సురేంద్ర, 2021లో క్రిస్టియన్ మ్యాట్రిమోనీ ద్వారా పిర్యదురాలికి పరిచయం అయి, ఆమెకు తప్పుడు ఉద్యోగ !! వ్యాపార వివరాలు చెప్పి నమ్మబలికి లక్ష యాభై వేలు, 30 తులాల బంగారు నగలు తీసుకొని మోసం చేయగా ఆగస్టు 2024న బాధితురాలి ఫిర్యాదు మేరకు నమోదు చేసిన కేసులో ప్రత్యేక బృందం ఆధ్వర్యంలో నిందితుడునీ అరెస్ట్ చేసి విచారణ చేయగా పెళ్లి పేరుతో ఒకరిని, వ్యాపారాల పేరుతో ఒకరిని అనేకమందిని మోసం చేసినట్లు వెల్లడించడంతో నిందితుడిని న్యాయస్థానానికి హాజరు పరచగా జుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## తాజ్ పూర్ లో ఉచిత ప్యూరిఫైడ్ వాటర్ క్యాన్లు పంపిణీ



**భువనగిరి రూరల్ నవంబర్ 25 ప్రభాతవార్త:**

మండలం పరిధిలోని తాజ్ పూర్ గ్రామంలో మంగళవారం తాజా మాజీ ఉపసర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ల ఆధ్వర్యంలో సొంత నిధులతో గ్రామ పరిధిలోని ప్రతి కుటుంబానికి ఉచితంగా నాలుగు వందల ప్యూరిఫైడ్ వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తాజ్పూర్ గ్రామ తాజమాజీ సర్పంచ్ బొమ్మారపు సురేష్, గ్రామ ప్రజలు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

# సర్పంచ్ పదవి ఆశావహులకు మొండి చెయ్యి

**పాలకవీడు, నవంబర్,25 ప్రభాతవార్త**

స్థానిక సంస్థలు ఎన్నికల రిజర్వేషన్ వెలువడంతో కొద్ది రోజులుగా ఆశలు పెట్టుకున్న ఆశావహులు ఆశలు ఆవిరియ్యాయి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాత రిజర్వేషన్ ప్రకారం 50 శాతం మించకుండా రిజర్వేషన్, ప్రకటించడంతో, మండలంలో బీసీలకు సర్పంచ్ ఎన్నికల్లో బీసీలకు ఒక్క స్థానంలో కూడా ఈ రిజర్వేషన్లు, రాకపోవడంతో గ్రామాలలో మండలాలలో అనేక మంది సర్పంచ్ పదవులపై ఎవరి అంచనాల వారు ఎవరు సమీకరణాలు వాళ్ళు లెక్కలు కట్టుకున్నారు కొంతమంది విందు రాజకీయాలు కూడా చేసినట్లు సమాచారం. ప్రభుత్వం ఒక్కసారిగా పాత రిజర్వేషన్లు కల్పించడంతో గ్రామ పంచాయతీ వార్డు , పదవులు అవి ఆశించని వారికే దక్కే అవకాశం ఉంది. దీనితో మళ్ళీ గ్రామాల్లో రాజకీయ పార్టీలు సామాజిక వర్గాల వారిగా తమ అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో ఉన్నారు.ఇన్ని రోజులు రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించిన వారికి పదవులు దక్కే అవకాశం చాలా తక్కువగా ఉండడంతో వారికి స్లీపింగ్ మోడ్లో ఉన్న నాయకులు తెరపైకి వచ్చి రాజకీయాల్లో తమ పట్టు నీలబెట్టు కోవడం కోసం విశ్వప్రయత్నాలు చేసుకున్నట్లు సమాచారం. అధికార పార్టీ నేతలు, ప్రతి పక్ష పార్టీ నేతలు సర్పంచ్ వార్డు, సభ్యులను వెతికే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తుంది ఇక గతంలో పార్టీ పదవులు,ప్రజా ప్రతినిధులుగా ఉన్న వారికి పార్టీ పదవులు మాత్రమే ఉండే అవకాశం ఉందని అన్ని పార్టీలలో చర్చ జరుగుతుంది రిజర్వేషన్లు మారడంతో పార్టీలో అన్ని సామాజిక వర్గాలు గెలుపు కోసం పని చేస్తాయా,చేస్తాయా లేక వర్గ పోరు పెరుగుతుందా వేచి చూడాలి. ఆశావహులు అనుకున్నట్లు జరిగితే తమను మళ్ళీ పార్టీలో పట్టించుకుంటారా లేదా అన్న భయం ఉండనే ఉంది.

# మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు.



**.హుజూర్ నగర్ రూరల్, నవంబర్ 25 ప్రభాతవార్త**

మహిళల అభివృద్ధి కొరకు తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని హుజూర్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాధికా అరుణ్ కుమార్ దేశ్ముఖ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా గ్రామంలో 18 సంవత్సరాల నిండిన మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు.అదేవిధంగా మండల పరిధిలోని లింగగిరి,అమరవరం,లక్కవరం,వేపలసింగారం,అంజలిపురం ,శ్రీనివాసపురం,గోపాలపురం,కరక్కాయల గూడెం,మర్రిగూడెం ,సీతారాంపురం గ్రామాలలో మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు ఆఫీజా నిజాముద్దీ, విజయలక్ష్మి, అంజిరెడ్డి, నబి , చక్కర వీరారెడ్డి, గోపిరెడ్డి , చామకూరి గురుపాదం, గ్రామల కార్యదర్శులు సోనేర్ ,శ్రీకాంత్, పవన్, పద్మ, సైదులు , గిరిజ,చంటి , మోలానా , సుస్మిత, ఇందు, రేణుక,స్వరూప ,సైదాబీ , నాయకులు ,మహిళలు పాల్గొన్నారు

# ఇందిరమ్మ చీరల పంపిణీ.

**మఠంపల్లి. నవంబర్ 25 ప్రభాతవార్త.**



మఠంపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. గ్రామ కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ ఆ దూరి స్రవంతి కిషోర్ రెడ్డి మహిళలకు చీరలు అందజేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందన్నారు. మహిళలను కోటీశ్వరులు చేసేందుకు మహిళా సంఘాలు ఆర్థిక వృద్ధిని సాధించేందుకు పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్ లు ఏర్పాటుకు సహకారం అందిస్తుందన్నారు. అదేవిధంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందన్నారు చీరల పంపిణీ అనేది పథకం మాత్రమే కాదని మహిళల పట్ల ప్రభుత్వానికి ఉన్న గౌరవం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృపానందం, కర్నె వెంకటేశ్వర్లు, లూర్దు మర్రెడ్డి, ఆందోల్ రెడ్డి మల్లెబోయిన గోపయ్య ఏశ మల్ల రాములు కందుల అశోక్ పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అధికారి

**గరిడేపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కోటి రత్నం మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని అన్ని రికార్డులను ఆమె పరిశీలించారు. వ్యాధి నిరోధక టీకాల పై వివరాలను అడిగి తెలుసుకున్నారు. వ్యాధి నిరోధక కోల్డ్ చైన్ విధానాన్ని, ఆరోగ్య కేంద్రంలోని రిఫ్రిజిరేటర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్టిన ప్రతి ఒక్కరికి వ్యాధి నిరోధక టీకాలను వేయించాలన్నారు. పిల్లలకు అన్ని రకాల టీకాలు సకాలంలో 100 అందించాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ నరేష్, వి సి సి ఎం లతీఫ్, ఆరోగ్య కేంద్రం అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక విధానాలతో బిజెపి ప్రభుత్వం

**హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 25, ప్రభాతవార్త :**



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలతో దేశా నికి వెన్నుముక రైతన్నల నడ్డి విరుస్తూ కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా విధానాలు రూ పొందిస్తుందని రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ అన్నారు. మంగళవారం రైతు సమస్యలపై రౌండ్ టేబుల్ చర్చా కార్యక్రమం మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వం స్వామి నాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించా లని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ధాన్యం, పంటల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఎరువుల సబ్సిడీకి ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వం అందు కు అను గుణంగా బడ్జెట్లో నిధులు కేటా యించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పని దినా లు 200 రోజులకు పెంచాలని కోరారు. వ్యవసాయ కూలీలకు కనీస వేతనంగా రూ 700 ఇవ్వా లని కేంద్ర ప్రభు త్వాన్ని కోరారు. ఈనెల 26 న కేంద్ర ప్రభుత్వ రై తు వ్యతిరేక విధానాలపై జిల్లా కేంద్రాలలో జరుగుతున్న నిరసన ధర్నా కార్యక్రమాలను జయప్ర దం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘాల నాయకులు కంబాల శ్రీనివాస్, పల్లె వెంకట్ రెడ్డి, పోటు లక్ష్మ య్య, కొప్పోజు సూర్యనారాయ ణ దుగ్గి బ్రహ్మం, గుండు వెంకటే శ్వర్లు, నూకల చంద్రం, ధూళిపా ల ధనుంజయ నాయుడు, దేవర మల్లీశ్వరి, పోసన బోయిన పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

**గరిడేపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త**

:మండలంలోని వెలిదండ గ్రామంలో అనారోగ్యంతో చికిత్స పొందిన బాధిత కుటుంబాలకు మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి కి సంబంధించిన చెక్కులను అందజేశారు. వెలిదండ గ్రామానికి చెందిన చనగాని లక్ష్మయ్య, రమణకు 45, 500 , ఝాన్సీ కి 27,500 రూపాయల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చనగాని సాంబయ్య, మాజీ సర్పంచి ఆదూరి పద్మ కోటయ్య, మోహన రంగా తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల పరిశీలన

**హుజూర్ నగర్ క్రైమ్ , హుజూర్ నగర్ రూరల్ , ప్రభాతవార్త :**



గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లకు ఉపక్రమించారు. మంగళవారం మండలంలోని పలు గ్రామ పంచాయతీలలోని పోలింగ్ కేంద్రాలను మండల అభివృద్ధి అధికారి దేవి రెడ్డి సుమంత్ రెడ్డి , యంపివో లావణ్య , పంచా యితీ రాజ్ ఏఈ ,రూట్ మ్యాప్ ఆఫీసర్ భూక్యా మోనిక, ఎస్ఐ బండి మోహన్ బాబు లు పరిశీలించారు. మండల పరిధిలో 11 గ్రామ పంచాయి తీలలో ఉన్న 27 లోకేషన్ లలో 110 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు చెప్పా రు . ఎలక్షన్ రోజు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల రద్దీ లేకుండా ఉండే విధంగా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు యస్ఐ చెప్పారు . పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులను పరిశీలించి ఓటర్లకు ఇబ్బందులు తలఎత్తకుండా త్రాగునీటి , కరంటు , క్యూ లైన్లు ఏర్పాట్లు చేస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి దేవి రెడ్డి సుమంత్ రెడ్డి అన్నారు . ఎన్నికల భాద్యతల్లో ఉన్న ఉద్యోగులు పోలింగ్ కేంద్రం వద్దకు సులభంగా చేరుకోటానికి అలాగే అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు పోలీసులు త్వరగా చేరుకోవటానికి రూట్ మ్యాప్ తయారు చేస్తున్నట్లు పంచాయితీ రాజ్ ఏ ఈ రూట్ మ్యాప్ ఆఫీసర్ భూక్యా మోనిక చెప్పారు

# మహిళల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి

**హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 25, ప్రభాతవార్త:**

మహిళలు అన్ని రంగాల అభివృద్ధి చెందేలా ఎన్నో సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి వారి సంక్షేమం కోసం కృషి చేస్తుందని హుజూర్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమి టీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశ్ ముఖ్ అన్నారు. మంగళవా రం హుజూర్ నగర్ పట్టణంలోని కౌండిన్య గార్డెన్స్ పంక్షన్ హాల్ లో జరిగిన హుజూర్ నగర్ నియోజ కవర్గ సమభావన సంఘాలకు వడ్డీ లేని రుణాలు, మహిళలకు చీరల పంపిణి కార్యక్రమం లో ఆమె పాల్గొని మాట్లాడుతూ మహిళ లందరికి నాణ్యమైన చీరలు పంపిణి చేయటంతో నా తోటి అక్క చెల్లమ్మలు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నా రు ప్రభుత్వం అందించే తోడ్పడుతూ మహిళలు స్వ యంశక్తితో ఎదిగేందుకు కృషిచేసి రాణించాలని పిలుపునిచ్చారు. ఆర్డీఓ శ్రీనివాసులు మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు డివిజన్ లో మహిళా సంఘాలకు పెట్రో ల్ బంక్ లు, సోలార్ పవర్ ప్లాంట్స్ ఏర్పాటు కోసం అవకా శాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో ఇందిరా మహి ళా శక్తి క్యాంటీన్ లు ఏర్పాటు చేస్తుందని అన్నా రు. మహిళలు పారిశ్రామిక వేత్తలు చేసేందుకు, కుటీర పరిశ్రమల్లో వారు తయా రు చేసే ఉత్పత్తులకు అంతర్జా తీయ గుర్తింపు తెచ్చేలా ప్రభు త్వం కృషి చేస్తుందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి పేరుతో అందజేస్తున్న చీరలు నాణ్యతతో పాటు ఆకర్షణియంగా ఉన్నాయ ని లబ్ధిదారులు తెలియజేస్తు న్నారని ఆయన అన్నారు నియోజకవర్గం లోని 7 మండ లాలకు చెందిన 2, 888 స్వయం సహాయక మహిళా సంఘాలకు 2.12 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను, ఇందిరా మహిళా శక్తి చీరలను అంద జేశారు.

# మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి



**గరిడేపల్లి,నవంబర్ 25, ప్రభాతవార్త :**

ఇందిర మహిళా శక్తి చీరలు రాష్ట్రంలోని మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్నాయని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.సోమవారం గరిడేపల్లి మండలంలోని తోపాటు 33 గ్రామ పంచాయతీల పరిధిలో మంగళవారం సాయంత్రం ఇందిర మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ఉచిత బస్సు సౌకర్యంతో పాటు వడ్డీ లేని రుణాలు వంటి పథకాలకు మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో మహిళలకు సారే అందించాలని నాణ్యమైన చీరలను అందిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఎంపీడీవో సరోజ, ఏపీఎం అజయ్, గరిడేపల్లి పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, రాయినిగూడెం పిఏసిఎస్ చైర్మన్ జుట్టు కుంట సత్యనారాయణ, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే చాందిమియా, కల్మలచెరువు మాజీ సర్పంచ్ మూలగుండ్ల విజయ సీతారాం రెడ్డి, గుండు రామాంజి, బల్దూరి సందీప్, బచ్చలకూరి కృష్ణ ప్రసాద్, పెండెం ముత్యాల గౌడ్,,బండా నర్సిరెడ్డి, పెండెం అఖిల్ గౌడ్, ముత్తినేని సుబ్బయ్య,బల్దూరి అంజయ్య,సోమయ్య,మహిళా సంగం ప్రధాన కార్యదర్శి ఉట్టికూటి రమణ,కుర్రి విజయ ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

**మఠంపల్లి. నవంబర్ 25 ప్రభాతవార్త:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే లక్ష్యంగా పనిచేస్తాం

## ఎమ్మెల్యే బిఎల్ఆర్




మిర్యాలగూడ, నవంబర్ 25. ప్రభాతవార్త:.

మహిళల ఆర్థిక స్వయం సమృద్ధి తోపాటు వారి స్వావలంబన, సాధికారత కొరకు ప్రభుత్వం పని చేస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని కళాభవన్ లో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి స్వయం సహాయక మహిళ సంఘాలకురూ 10.10 కోట్ల విలువ గల వడ్డీ లేని రుణాలచెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం పనిచేస్తుందని అందులో భాగంగానే మహాలక్ష్మి ్మ పథకం కింద ఉచిత బస్సు ప్రయాణంతోపాటు వారి ఆర్థిక అభివృద్ధికి పెట్రోల్ బంకులు, మహిళా శక్తి క్యాంటీన్ల నిర్వహణ,ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టే బాధ్యత , అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల అప్పగింత వరులతో పాటు బ్యాంకు లింకేజీ ద్వారా రుణాల అందించి వారి ఆర్థిక ఎదుగుదలను ప్రభుత్వం ఎంతో ప్రోత్సహిస్తుందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వర్లను చేయడమే లక్ష ్యంగా ప్రభుత్వం సరికొత్త ఆలోచనతో పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుందన్నారు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమ అభివృద్ధే లక్ష ్యంగా పనిచేస్తుందని అందులో భాగంగానే పెట్రోల్ బంకుల, బస్సుల నిర్వహణ చేపట్టడంతో పాటు ఇందిరమ్మ మహిళా శక్తి ఆధ్వర్యంలో నాణ్యమైన చీరలు మహిళలకు అందిస్తుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మహిళా సంఘాలకు అందిస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధిని సాధించాలన్నారు. వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక పరంగా అభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ పట్టణంలో మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకు నిర్వాహణ కు స్థలం చూడాలని మహిళా సంఘాల కోసం ప్రత్యేకించి భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని సేకరించడంతోపాటు భవిష్యత్తులో రైస్ మిల్లుల నిర్వహణకు మహిళలకు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. పెన్షన్ రాని వికలాంగులకు పెన్షన్ మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ న్ అమిత్ మాలేపాటి, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎడవె ల్లి శేఖర్ రెడ్డి, కమిషనర్ శ్రీనివాస్, తాసిల్దార్ శ్రీరాములు సురేష్ కుమార్, ఎంపీడీవో శేషగిరి శర్మ ఎంపీ ఓ మాతంగి రమేష్, డిపిఎం సోమయ్య, ఏపీఎంలు గుంటి దిలీప్ కుమార్, కృష్ణమూర్తి, నిజాముద్దీన్, మధు,జానకి, పి అర్ పి బక్కయ్య, పట్టణ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి. నాయకులు సార్ రెడ్డి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో పకడ్బందీగా నిర్వహించాలి


## జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావుయాదాద్రి

భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:



గ్రామ పంచాయతీ ఎన్నికల విధులు అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హను మంతరావు. మంగళవారం భువనగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ. గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడొచ్చిన పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎక్కడ కూడా ఎటువంటి ఆటంకాలు కలగకుండా ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలన్నారు. ఎన్నికల విధులు , బాధ్యతలు, నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలన్నారు. ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని తెలిపారు. తదుపరి కార్యాలయంలో ఉన్న ఎన్నికల సామగ్రిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జడ్పిసిఓ శోభారాణి, మండల స్పెషల్ ఆఫీసర్ శ్యాంసుందర్, ఎంపీడీవో శ్రీనివాస్ రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లలో, ఎస్సిలకు మొండి చేయి



| GP | వార్డులు | జనరల్ | BC | ST | |
|---|---|---|---|---|---|
| [illegible] | 10 | 5 | 1 | 4 | 0 |
| [illegible] | 10 | 5 | 2 | 3 | 0 |
| [illegible] | 10 | 5 | 3 | 2 | 0 |
| [illegible] | 8 | 4 | 3 | 1 | 0 |
| [illegible] | 8 | 4 | 3 | 1 | 0 |

..మాడుగులపల్లి, నవంబర్ 25ప్రభాతవార్త

గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబందించిన, వార్డు రిజర్వేషన్ ల ప్రక్రియలో,మండలంలోని 5 గ్రామ పంచాయితీ లలో ఎస్సి జనాభా, ఓటర్లు ఉన్నప్పటికీ ఎస్సి లకు రిజర్వేషన్ లలో వార్డులను కేటాయించక పోవడం శోచనియమని, ఆ సామజిక వర్గానికి చెందినవారు నిరాశలో ఉన్నట్లు తెలిపారు.గ్రామ పంచాయతీ లు,, వార్డులు, సామజిక వర్గాల వారిగా

# నిరాశ్రయులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలి

: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.

మిర్యాలగూడ, నవంబర్ 25. ప్రభాతవార్త:.



నిరాశ్రయుల భవనంలో నిరాశ్రయులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని ప్రభుత్వ సేవలు వారందరికీ అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రకాష్ నగర్ లో గల నిరాశ్రయుల విశ్రాంతిభవనాన్ని ఆమె మంగళవారం వేకువ జామున నే ఆకస్మికంగా తనిఖీ చేసి వారితో ముఖాముఖి మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని గుర్రప్ప గూడానికి చెందిన సైదిరెడ్డి అనే వ్యక్తి యోగక్షేమాలు సమస్యలను అడిగి తెలుసుకోవడంతో ఆశ్రమంలో అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. నిరాశ్రయుల భవనాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వారి విశ్రాంతి గదిలో శు చితమైన భోజనము ఆరోగ్య పరీక్షలు సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఆమె వెంట స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్ నారాయణన్ అమిత్ మాలేపాటి, తహశీ ల్దార్ శ్రీరాముల సురేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఆర్ ఐ కృష్ణయ్య అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.

# గ్రామ పంచాయతీ' ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం

## అమల్లోకి ఎన్నికల కోడ్

పకడ్బందీగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలి.

ప్రశాంత వాతావరణంలో స్థానిక ఎన్నికలు నిర్వహించాలి.

అధికారులకు సెలవులు రద్దు. జిల్లా కలెక్టర్ హనుమంత రావు.

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :



ఎన్నికల కోడ్ ను జిల్లాలో అధికారులు సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం నుంచి డీ.ఎల్.పీ.ఓలు, ఎం.పీ.డీ.ఓలు, ఎం.పీ.ఓలతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. పకడ్బందీగా ప్రశాంత వాతావరణం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. యాదాద్రి భువనగిరి జిల్లాలో పకడ్బందీగా, ప్రశాంత వాతావరణం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని సూచించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని, పరస్పరం సమన్వయంతో పని చేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. అధికారులకు సెలవులు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఏ దశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. నిఘా బృందాలను నియమించి, పకడ్బందీగా కోడ్ అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమిస్తూ, ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కల్పించేలా శిక్షణ తరగతులను ఇప్పటికే నిర్వహించడం జరిగిందన్నారు. బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రిని జాగ్రత్తగా సరి చూసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఎక్కడైనా సదుపాయాలు లేకపోతే యుద్ధప్రాతిపదికన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్ వంటి వసతులు ఉండేలా తీసుకోవాలన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని , నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ తదితర అన్ని ప్రక్రియలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను గడువు లోపు పరిష్కరించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,జెడ్పీ సీ.ఈ.ఓ శోభారాణి , జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ , నోడల్ అధికారులు, డీ.ఎల్.పీ.ఓలు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

నల్లగొండ జిల్లా : దేవరకొండ, మునుగోడు, కేతుపల్లి, శాలిగౌరారం, నల్లగొండ, కన్నెగల్,
సూర్యాపేట జిల్లా : పెన్‌పహాడ్, అనంతగిరి, పాలకవీడు, ఆత్మకూర్ ఎస్

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364